IYYALATELANGANA
# ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస
iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana
హైదరాబాద్ శనివారం 26-04-2025 సంపుటి :10 సంచిక :50 పేజీలు 8 వెల. రూ॥ 4 /-

# వేట మొదలుపెట్టండి..

## రాష్ట్రాలకు అమిత్ షా కీలక ఆదేశాలు..!



న్యూఢిల్లీ : కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, దేశం వీడేందుకు నిర్దేశించిన గడువు తరువాత ఏ పాకిస్తానీనీ భారత్‌లో ఉండనివ్వరాదని ఆదేశించినట్లు అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. పాకిస్తానీలకు జారీ చేసిన అన్ని వీసాలను ఈ నెల 27 నుంచి రద్దు చేస్తున్నట్లు భారత్ గురువారం ప్రకటించింది. మంగళవారం పహల్‌గామ్‌లో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులను బలిగొన్న ఉగ్ర దాడిపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తిరిగి రావలసిందిగా పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారత జాతీయులకు కేంద్రం సలహా ఇచ్చింది. హోమ్ శాఖ మంత్రి స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి గడువు తరువాత భారత్‌లో ఏ పాకిస్తానీ బస చేయకుండా చూడాలని వారిని కోరినట్లు ఆ వర్గాలు తెలియజేశాయి. తమ తమ ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, వారిని తిప్పిపంపేలా చూడాలని కూడ ముఖ్యమంత్రులను కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. వీసాల రద్దు ఆదేశం హిందు పాకిస్తానీ జాతీయులకు ఇదివరకే జారీ చేసిన దీర్ఘ కాలిక వీసాలకు వర్తించదు. అవి 'చెల్లుబాటులో ఉంటాయి.' పహల్‌గామ్ దాడికి సీమాంతర సంబంధాలు ఉండడంపై పాకిస్తానీ జాతీయులకు వీసా సర్వీసులను వెంటనే నిలుపుదల చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. 26/11 ముంబయి ఉగ్ర దాడి దరిమిలా దేశంలో పౌరులను లక్షంగా చేసుకున్న హీనమైన ఉగ్ర దాడి అది. అదనంగా సార్క్ వీసా పొడిగింపు పథకం (ఎస్‌విఇఎస్) కింద భారత్‌కు ప్రయాణించేందుకు పాకిస్తానీ జాతీయులను అనుమతించబోమని, ఎస్‌విఇఎస్ వీసా కింద ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాకిస్తానీ జాతీయుడు ఎవరైనా 48 గంటల్లోగా దేశం వదలి వెళ్లాలని కూడా ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఆ గడువు శుక్రవారంతో ముగిసింది. పహల్‌గామ్ మారణకాండలో పాత్ర ఉన్న ప్రతి ఉగ్రవాదిని, వారి 'మద్దతుదారులను' భారత్ 'గుర్తించి, ఆచూకీ తీసి, శిక్షిస్తుంది' అని, హంతకులను 'భూమి చివరి వరకు ' వెంటాడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం విస్పష్టంగా ప్రకటించారు. మరొక వైపు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా దౌత్యపరంగా దాడిని భారత్ ముమ్మరం చేసింది. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పార్టీలతో సంబంధం లేకుండా నాయకులు అందరూ ఉగ్రవాదంపైన, ఉగ్ర శిబిరాలపైన కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు హామీ ఇచ్చారు. భారత్ అదే సమయంలో 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని వెంటనే నిలిపివేస్తున్నట్లు కూడా పాకిస్తాన్‌కు తెలియజేసింది. ఒప్పందం షరతులను పాక్ ఉల్లంఘించిందని భారత్ ఆరోపించింది.

# ఉగ్రవాదంపై భారత్ సమైక్య పోరు సాగించాలి

## శ్రీనగర్‌లో రాహుల్ గాంధీ



శ్రీనగర్: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుం టున్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతు న్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజే శారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్ రెడ్డికి న్యాయస్థానం మినహాయింపు ఇచ్చింది. సీఎం హోదాలో బిజీగా ఉండే రేవంత్ రెడ్డి ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరు కాలేరని హైకోర్టు స్పష్టం చేసింది. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తుందని గతంలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. సీఎం కామెంట్‌పై ఎక్సైజ్ కోర్టులో విచారణ జరిగింది. క్వాష్ చేయాలంటూ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ్రయించారు. ఈ విచారణ జూన్ 12వ తేదీకు రాష్ట్ర హైకోర్టు వాయిదా వేసింది.కాగా, మే 4వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగూడెంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో బీజేపీ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని అన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే ట్రయల్ కోర్టులో నాలుగుసార్లు ఈ కేసు వాయిదా పడింది. దీంతో కాసం వెంకటేశ్వర్లు హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి ఈ పిటిషన్‌ను కొట్టేసి నాంపల్లిలోని ప్రత్యేక కోర్టు ఫిర్యాదును పరిశీలించి, న్యాయం చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# కాళేశ్వరం నిరుపయోగం.. కానీ రికార్డుస్థాయిలో పంటలు: ఉత్తమ్




హైదరాబాద్: ప్రాజెక్టుల అంశంలో బిఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలి అని నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంతో అద్భుతం సృష్టిస్తున్నామని రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. ఎన్‌డిఎస్ఎ నివేదిక చూసిన తర్వాతైనా సిగ్గుపడాలి అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలే డిజైన్ చేశారని వాళ్లే నిర్మించారని ఆరోపించారు. మేడిగడ్డ, సుందిళ్ల నిరుపయోగంగా మారాయని అన్నారు. కాళేశ్వరం నిరుపయోగమైనా.. రికార్డుస్థాయిలో పంటలు వచ్చాయని తెలిపారు.అబద్ధాలను గొప్పగా చెప్పుకొని బతకాలని బిఆర్ఎస్ అనుకుంటోందని.. రైతులకు బిఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్‌డిఎస్ఎ రిపోర్టుపై అధ్యయనం చేస్తామని.. వచ్చే కేబినెట్ భేటీలో ఎన్‌డిఎస్ఎ రిపోర్టుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కాళేశ్వరాన్ని.. బిఆర్ఎస్ నేతల జేబులు నింపుకోవడానికే కట్టారని ఆరోపించారు.

# ఢిల్లీ మేయర్ పీఠం బీజేపీ కైవసం..

## రాజా ఇక్బాల్ సింగ్ గెలుపు

న్యూఢిల్లీ: దాదాపు రెండేళ్ల తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ తిరిగి బీజేపీ కైవసం అయింది. ఎంసీడీ కొత్త మేయర్‌గా బీజేపీ నేత రాజా ఇక్బాల్ సింగ్ శుక్రవారంనాడు ఎన్నికయ్యారు. సింగ్‌కు 133 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 8 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లలేదు. మొత్తం 142 ఓట్లు పోలయ్యాయి. ఆప్ ఈ ఎన్నికలను బహిష్కరించింది. బీజేపీ అభ్యర్థి జై భగవాన్ యాదవ్ డిప్యూటీ మేయర్‌గా శుక్రవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



కాంగ్రెస్ అభ్యర్థి అరిబా ఆసిఫ్ ఖాన్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. డిప్యూటీ మేయర్ పోస్టుకు బీజేపీ తమ అభ్యర్థిగా బేగంపూర్ వార్డుకు చెందిన యాదవ్‌ను నామినేట్ చేసింది.కాగా, ఇంతకు ముందు మేయర్ పోస్ట్ ఆప్ చేతిలో ఉంది. మూడు ఓట్ల తేడాతో ఆప్ మేయర్ అభ్యర్థిగా మహేష్ కుమార్ ఖించి 2024 నవంబర్‌లో ఎన్నికయ్యారు. విడివిడిగా ఉన్న ఈస్ట్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఈడీఎంసీ) నార్త్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డీఎంసీ), సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎస్‌డీఎంసీ)ను 2022 మే 22న మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ పేరుతో విలీనం చేశారు.

# భారత్ సమ్మిట్‌కు రాహుల్ గాంధీ

హైదరాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ సమ్మిట్‌కు హాజరవుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచానికి హైదరాబాద్ ఖ్యాతీని చాటి చెప్పేలా భారత్ సదస్సు -2025ను నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రేపు (శనివారం) ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వేషన్ సెంటర్‌లో(హెచ్ఐసీసీ)లోని నోవాటెల్‌లో ఈ సదస్సు జరుగుతుందని అన్నారు. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ప్రారంభమైంది. ఈ సదస్సుకు 98 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. సామాజిక



న్యాయం అనే అంశంపై ప్రతినిధులు చర్చిస్తున్నారు. ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌పై సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్ చేయనున్నారు. భారత్ సమ్మిట్ హైదరాబాద్ ఇమేజ్ పెంచుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారుఏబీఎన్‌తో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. పెట్టుబడులకు, ఇండస్ట్రీయల్ రంగానికి హైదరాబాద్ ఎలా ఉపయోగపడుతుందో భారత్ సదస్సు డిక్లరేషన్‌లో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సాయంత్రం హైదరాబాద్ డిక్లరేషన్ చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ గురించి డిక్లరేషన్ చేస్తారని అన్నారు. హైదరాబాద్ చరిత్ర, భవిష్యత్తును డిక్లరేషన్‌లో పొందుపరిచామని వెల్లడించారు.హైదరాబాద్‌లో ఉన్న శాంతిని ప్రపంచం మార్గదర్శకంగా తీసుకోవాలని చెబుతామని అన్నారు. సాయంత్రం క్యాండిల్ ర్యాలీలో విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.భారత్ సమ్మిట్ హైదరాబాద్ ఇమేజ్ పెంచుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. ఎంఐఎంకు 63 ఓట్లు, బీజేపీకి 25 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల మెజార్టీతో ఎంఐఎం గెలిచింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఫలితాలపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేకున్నా పోటీ చేసి బీజేపీ చిత్తుగా ఓడిపోయిందని అన్నారు.

# కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

## లష్కరే టాప్ కమాండర్ హతం

శ్రీనగర్: పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రవంతటా జల్లెడపడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు



మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టుబెట్టాయి.

# ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత

బెంగళూరు: ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు.1990 నుంచి 1994 వరుకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు.



1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు.ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## పీఓకే విలీనమే పరిష్కారమా...

పహల్గామ్ లో ఉగ్రదాడితో అందాల కశ్మీరం... అల్లకల్లోలంగా మారింది. ఉగ్రతూటాకు ఆ ప్రాంతం అల్లాడిపోయింది. ముష్కరుల రాక్షసకాండకు 26 మంది అమాయకులు బలయ్యారు. దీంతో భారత్, పాక్ మధ్య వివాదం మరింత ముదిరింది. భారత్ సరిహద్దుల్లో ఆయుధాలు సిద్ధం చేసుకుంటూనే... పాక్‌కు వెన్నులో వణుకుపుట్టేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఖరాకండిగా పాక్‌తో దౌత్య సంబంధాలు తెంచేసుకుంది. పహల్గామ్ ఉగ్రదాడిని అమెరికా, రష్యా, చైనా, శ్రీలంక, ఇటలీ, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలుదేశాలు ఖండించాయి. ఉగ్రవాదుల ఏరివేతకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై పోరాటంలో మద్దతుగా ఉంటామని ప్రకటించాయి. దీంతో ప్రపంచదేశాల సపోర్టుతో పాక్‌ను భారత్ ఒంటరిని చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తోంది. ఇటు జీ20 దేశాల రాయబారులతోనూ భారత విదేశాంగ శాఖ భేటీ అయ్యింది. దౌత్యవేత్తలకు పహల్గామ్ ఉగ్రదాడి గురించి కళ్లకు కట్టినట్లు వివరించారు భారత విదేశాంగ అధికారులు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న తీరును? భారత్‌పై పాక్ పదేపదే కవ్వింపులకు దిగుతున్న పరిణామాలను దౌత్యవేత్తలకు తెలియజేశారు. పాక్ కుట్రలను ఇటు అఖిలపక్ష సమావేశంలోనూ వివరించింది కేంద్రం. రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాక్ తీరుపై అన్నిపార్టీలు కన్నెర్ర చేశాయి. పాక్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా స్వాగతిస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సైతం మద్దతిచ్చారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ విలీనం' భారత్‌లో రాజకీయంగా, భద్రతపరంగా అత్యంత చర్చనీయమైన అంశం. ఈ విషయంపై భారత్‌లో ప్రభుత్వ విధానాలూ, ప్రజల భావోద్వేగాలూ గట్టి స్థాయిలో ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడితో మరోసారి పీఓకే విలీనంపై జోరుగా చర్చ జరుగుతోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యకు 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్నిగ్ర్భాంతికి గురిచేస్తోంది. అయితే, ఈ దాడిని పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ తిరిగి స్వాధీనం చేసుకోడానికి మార్గం సుగమం చేసిందా? పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం జరిగి త్వరలోనే పీఓకే విలీనం అవుతుందా? దాయాది పాకిస్థాన్ కుట్రలకు అడ్డుకట్ట పడుతుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేయబోతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో తాజాగా, ప్రముఖ జ్యోతిషుడు ఏడాది కిందట చెప్పిన జోస్యం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పహల్గామ్ దాడి పీఓకేలోని చాలా భూభాగాన్ని భారత సైన్యం స్వాధీనం చేసుకోడానికి కీలక అవకాశం కల్పించిందని, ఈ విషయంలో ఆర్మీ విజయం సాధిస్తుందంటూ రుద్ర కరణ్ ప్రతాప్ అనే జ్యోతిషుడు అంచనా వేశారు. గతంలో ఈయన చెప్పిన జోస్యాలు ఫలించడంతో దీనిపై నమ్మకం పెరిగింది. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ జ్యోతిషుడు.. ప్రధాని మోదీ, పీఓకే స్వాధీనం గురించి జాతకం చెప్పడం విశేషం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం కుజ మహాదశలోకి ప్రవేశించారని, మూడోసారి ఆయన పదవిలోకి వచ్చి.. దేశ భూభాగానికి సంబంధించిన వివాదాలపై దృష్టిసారించి సత్ఫలితాలు సాధిస్తారన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏప్రిల్ 2025 నుంచి సెప్టెంబరు 2025 మధ్య భారత్‌లో విలీనం అవుతుందని 2024 ఏప్రిల్ 6న ట్వీట్ చేశారు. దీనికి ప్రత్యేక క్రెడిట్ లేదా గుర్తింపు అవసరం లేదంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం అప్పట్లో తాను పెట్టిన పోస్ట్‌ను జ్యోతిషుడు రీపోస్ట్ చేస్తూ.. "ఏప్రిల్ 22, 2025 నాటి సంఘటనలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి.. పహల్గామ్‌లో జరిగిన ఒక దారుణమైన, పిరికిపంద ఉగ్రవాద దాడి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను రేకెత్తిస్తుంది.. ఈ సమయంలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని గణనీయమైన భాగాన్ని భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది" అని ట్వీట్ చేశారు. దేశ విభజన అనంతరం 1947లో పాకిస్థాన్ ఆక్రమించుకున్న కశ్మీర్‌లోకి కొంత భూభాగమే పీఓకే. దీనిని అధికారికంగా తమ భూభాగంగా భారత్ భావిస్తుంది. సంవిధాన పరంగా జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మొత్తం భారత్‌లో భాగమే. పీఓకేను స్వాధీనం తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని భారత పార్లమెంటు 1994లో ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా. అయితే, విలీనం అంత ఆషామాషీ కాదు. ప్రస్తుతం పాకిస్థాన్ అధీనంలో ఉన్న పీఓకేలో పాక్ సైన్యం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇటీవల అక్కడ హమాస్ నేతల పర్యటన, ఉగ్రవాద శిబిరాల ఉనికిపై భారత్‌కు ఆగ్రహాన్ని కలిగించాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో ఖనీఐపై కేంద్రం మరింత దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ–దౌత్యపరంగా: అంతర్జాతీయంగా పాక్‌పై ఒత్తిడి తెచ్చి, దానిని భారత్‌కు తిరిగి అప్పగించే మార్గం (కానీ ఇది చాలా కష్టం). రక్షణ చర్య: సైనిక మార్గంలో తిరిగి స్వాధీనం చేసుకోవడం.

# యుద్ధం వస్తే..ఎవరి బలం ఎంత.. సైన్యం ఎంత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్) భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడితో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్‌లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్‌లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్‌పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్‌తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్‌స్పేస్‌ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీయులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. భారత్‌తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్‌తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్‌లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్‌తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది. మరోవైపు.. సైనిక పరంగా, ఆయుధాల పరంగా, రక్షణ శాఖ బడ్జెట్ పరంగా చూస్తే.. భారత్‌తో అసలు పాకిస్తాన్ పోటీపడే స్థితిలో కూడా లేదు. భారత్ వద్ద 14 లక్షల మంది సైనికులు ఉండగా.. పాకిస్తాన్ వద్ద కేవలం 6.5 లక్షల మంది సైన్యం మాత్రమే ఉంది. ఇక రిజర్వ్ ఫోర్స్‌లు భారత్ వద్ద 11 లక్షలు ఉండగా.. పాకిస్తాన్‌కు కేవలం 5 లక్షలు మాత్రమే ఉంది. 2024లో భారత రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లు కాగా.. పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ 11 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయించారు. ఫైటర్ జెట్‌లు (సుఖోయ్–30 ఎంకేఐ, రఫేల్) భారత్ వద్ద 600 కంటే ఎక్కువ ఉండగా.. పాకిస్తాన్ వద్ద 350 (జేఎఫ్–17, ఎఫ్–16, మిరాజ్) ఉన్నాయి. యుద్ధ ట్యాంకులు భారత్ వద్ద 4,500కు పైగా ఉండగా.. పాక్ వద్ద కేవలం 2,400 మాత్రమే ఉన్నాయి. నౌకా శక్తిలో భారత్ వద్ద 1 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, డిస్ట్రాయర్స్, సబ్‌మెరైన్లు ఉన్నాయి. కానీ పాకిస్తాన్ వద్ద నౌకా శక్తి పరిమిత సంఖ్యలోనే ఉంది. ఇక న్యూక్లియర్ ఆయుధాలు భారత్ వద్ద 160 నుంచి 170 ఉన్నట్లు అంచనా ఉండగా.. అదే పాకిస్తాన్ వద్ద 160 నుంచి 165 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉంది. ఈ ఒక్క అణ్వాయుధాల విషయంలో మాత్రం భారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్తాన్‌కు కనిపిస్తోంది. మిస్సైల్ శక్తిలో భారత్ వద్ద అగ్ని, బ్రహ్మోస్ వంటి అగ్రశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిస్సైళ్లు ఉన్నాయి. అదే పాక్ వద్ద షాహీన్, గౌరీ, బాబుర్ మిస్సైళ్లు ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది. యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపె ట్టదు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

# గూగుల్ లో ట్రెండింగ్ టాపిక్ గా పహల్గామ్

హైదరాబాద్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిపై భారతదేశంలో మాత్రమే కాదు, పాకిస్తాన్‌లో కూడా వాతావరణం వేడెక్కింది. మంగళవారం అంటే ఏప్రిల్ 22న జరిగిన ఈ దాడిపై ఒకవైపు భారతదేశంలో కోపం, ఆవేదన వ్యక్తం చేస్తుంది. మరోవైపు పాకిస్తాన్ ఇంటర్నెట్ వినియోగదారులు కూడా ఈ ఘటన గురించి ఆరా తీస్తున్నారు జరుగుతున్న చర్చల్లో పాల్గొంటున్నారు. భారత్ చేపట్ట చర్యల గురించి తెలుసుకుంటున్నారు. ఈ దాడి తరువాత పాకిస్తాన్‌లోని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ (గతంలో ట్విట్టర్) గూగుల్‌లో దీనికి రిలేటెడ్‌గా ఉండే కీవర్డ్స్ వేగంగా ట్రెండ్ అవుతున్నాయి. నివేదికల ప్రకారం, పాకిస్తాన్‌లోని ప్రజలు పెద్ద సంఖ్యలో 'పహల్గాం, పహల్గాం ఎటాక్, కాశ్మీర్, పుల్వామా, జమ్ము ' వంటి పదాల గురించి వెతుకుతున్నారు. ఈ ఉగ్రవాద ఘటన తరువాత భారతీయ సోషల్ మీడియాలో వంటి హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతుండగా, పాకిస్తాన్‌లో కూడా ఈ దాడిపై ప్రజల ఆసక్తి కనిపిస్తోంది. సోషల్ మీడియాలో పాకిస్తాన్ వినియోగదారులు ఈ దాడిపై వేర్వేరుగా స్పందిస్తున్నారు. ఈ దాడిపై పొరుగు దేశం పాకిస్తాన్ నుంచి ఒక అధికారిక ప్రకటన కూడా వచ్చింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ దాడిలో పాకిస్తాన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఖండించారు. అయితే, సోషల్ మీడియాలో పాకిస్తాన్ వినియోగదారుల ప్రతిస్పందన ద్వారా ఈ ఘటన అక్కడ కూడా కలకలం రేపిందని స్పష్టమవుతోందిఅదే సమయంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదాన్ని భారతదేశం సహించదని ఆయన అన్నారు. అంతేకాదు దానికి తగిన ప్రతిస్పందన ఇస్తుందని అన్నారు. అలాగే ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఢిల్లీలోని ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, 'ఈ దాడి అమానుషమైనది మాత్రమే కాదు, సిగ్గుచేటు ప్రయత్నం. దీనికి స్పందన కచ్చితంగా బలంగా ఉంటుంది. చేసిన వాళ్లనే కాకుండా దీని వెనుక ఉన్న వారిని కూడా బయటకు లాగుతాం' అని అన్నారు. గూగుల్‌లో ట్రెండ్ అవుతున్న కీవర్డ్లు భారతదేశం మాత్రమే కాదు, పాకిస్తాన్ ప్రజలు కూడా పహల్గాం దాడికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారని స్పష్టంగా తెలుస్తోంది. సెర్చ్ ట్రెండ్స్ ద్వారా పాకిస్తాన్ పౌరులు భారత్–పాక్ సంబంధాలపై దీని ప్రభావాన్ని గురించి ఆందోళన చెందుతున్నారని వెల్లడైంది.

# కశ్మీర్ కొండల్లో ఉగ్రవాదులు

శ్రీనగర్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. లష్కర్?ఎ?తొయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్) బాధ్యత వహించిన ఈ దాడిలో 26 మంది, అందులో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఉగ్రవాదులు కార్బైన్‌లు, అఓ?47 రైఫిళ్లతో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటన తర్వాత, కేంద్ర ప్రభుత్వం భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను మంజూరు చేసింది, ఉగ్రవాదులను అంతమొందించేందుకు తీవ్ర శోధన కార్యకలాపాలను ప్రారంభించింది. పహల్గాం దాడి తర్వాత, భారత సైన్యం, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్తంగా పూంఛ్, బారాముల్లా, పహల్గాం అడవుల్లో ఉగ్రవాదుల కోసం భారీ శోధనను ప్రారంభించాయి. హెలికాప్టర్‌లు, డ్రోన్‌లతో ప్రతి అంగుళాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించబడుతోంది, ఇందులో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన నెట్రా డ్రోన్‌లు 240 డిగ్రీల కవరేజ్‌తో రియల్?టైమ్ డేటాను అందిస్తాయి. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న ఇఒ/చి?2090 రాడార్ సిస్టమ్స్ 450 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను గుర్తిస్తాయి. ఇస్రో ఉపగ్రహాల నుంచి పొందిన రియల్?టైమ్ ఇమేజరీ ఉగ్రవాదుల స్థానాలను ఖచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతోంది.

# మంత్రి వర్గం వాయిదాల పర్వంతోనే సరి..

హైదరాబాద్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)ఇదిగో.. అదిగో.. అన్నారు. కొందరైతే డేట్ కూడా ఫిక్స్ చేశారు. తీరా చూస్తే ఏదీ లేదు. వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది.. అసలు అంతుచిక్కని ప్రశ్నగా మారిపోయింది. అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ కామెంట్స్‌తో మరోసారి కేబినెట్ అంశం తెరపైకొచ్చింది. మంత్రివర్గ విస్తరణ ఎవరి పరిధిలో ఉంటుందన్న టాపిక్‌పై తెలంగాణలో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయిమంత్రివర్గ విస్తరణ కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూపులు.. అంతకంతకూ పెరిగిపోయిన ఆశావహులు.. కాలం గడిచిపోతున్నా పదవీ కాంక్ష నెరవేరని నాయకుల ప్రయత్నాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఇప్పట్లో కేబినెట్ విస్తరణ కష్టమేనన్న సంకేతాలతో కొన్నాళ్లుగా నేతలంతా సైలెంట్ అయిపోయారు. అయితే లేటెస్ట్‌గా మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు సరికొత్త చర్చకు తెరలేపాయి. కేబినెట్ విస్తరణ అంశం ముఖ్యమంత్రి పరిధిలో ఉందంటూ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఈ కామెంట్సే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. మొన్నటిదాకా కేబినెట్ విస్తరణ అంశం కాంగ్రెస్ హైకమాండ్ చేతిలో ఉంటుందని చెబుతూ వచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులనే మంత్రిపదవి వరిస్తుందని.. ఆ నేతలు ఎవరనేది మాత్రం నిర్ణయించేది అధిష్టానమే పదేపదే చెప్పారు రేవంత్‌రెడ్డి. దీంతో ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల కోసం ఎంతోమంది సీనియర్లు అధిష్టానం పెద్దలను కలవడం, లేఖలు రాయడం జరిగింది. సీనియర్ నేత జానారెడ్డి కూడా హైకమాండ్‌కు లెటర్ రాశారు. రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అయితే ఓ అడుగు ముందుకేసి.. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే రాజీనామా చేస్తానంటూ పార్టీ పెద్దలకే అల్టిమేటం ఇచ్చారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుంచి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారన్న ప్రచారం జరిగింది. ఇటు నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం ఢిల్లీ పెద్దలతో లాబీయింగ్ జరిపినట్లు జోరుగా ప్రచారం నడిచింది. ఇలా ఒక్కరేంటి? మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలన్న తపనతో ఎందరో నేతలు హస్తినబాట పట్టారు. మరికొందరు విజ్ఞప్తి లేఖలు ఢిల్లీకి పంపారు. మొత్తంగా? కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ ఒకలా.. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మరోలా మాట్లాడటంతో నేతలంతా కన్‌ఫ్యూజన్‌లో పడ్డట్లు తెలుస్తోంది. మరీ ఈ కేబినెట్ విస్తరణ కన్‌ఫ్యూజన్‌పై క్లారిటీ రావాలంటే కాస్త ఆగాల్సిందే..!

# కేటీ రామారావుకు ఫుల్ పవర్స్

హైదరాబాద్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఎన్నికల్లో ఆయనే అంతా డిసైడ్ చేసేటట్లున్నారు. కేసీఆర్ పార్టీ అధినేతగా ఉన్నప్పటికీ ఆయన గౌరవం ఆయనకు ఉంటుంది. ఆయన సలహాలు, సూచనలు మాత్రమే తీసుకుంటారు. కేసీఆర్ చెప్పే వ్యూహాలను రాజకీయంగా అమలు చేయనున్నారు. అంతే తప్ప నియోజకవర్గాల్లో కేసీఆర్ జోక్యం మాత్రం ఇక ఉండకపోవచ్చని అంటున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ గా ఉండకపోవచ్చన్న ఊహాగానాలు గులాబీపార్టీలో జోరుగా ఊపందుకుంటున్నాయి. అదే సమయంలో కేటీఆర్ ను ప్రసన్నం చేసుకోవడానికి నేతలు కూడా క్యూ కడుతున్నారు. వచ్చే ఎన్నికలకు ముందు అంటే రానున్న ఏడాది తాను తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ వచ్చే ఏడాది పాదయాత్ర చేసిన తర్వాత కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఇప్పటికే అక్టోబరు నెలలో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందని కూడా కేటీఆర్ ప్రకటించారు. ఇక తాజాగా కేటీఆర్ రాజేంద్ర నగర్ ఉప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి పేరును ప్రకటించడం కూడా ఈ చర్చకు కారణమయింది. ఏ మాత్రం కేసీఆర్ తో సంబంధం లేకుండా ముందుగానే, ఉప ఎన్నికల ఊసే లేకముందే అభ్యర్థిని ప్రకటించడంతో ఇంకా కారు స్టీరింగ్ కేటీఆర్ చేతుల్లోనే ఉన్నట్లు స్పష్టమయింది. కేసీఆర్ కూడా తొలి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక పెద్దగా ఆయన రాష్ట్రం కోసం పనిచేయాలన్న ఆకాంక్ష కూడా లేదు. దీంతో పాటు ఎక్కువ కాలం ఫామ్ హౌస్ లోనే పరిమితమవుతున్నారు. వ్యవసాయంలోనే ఆయన ఎక్కువ గడుపుతూ చాలా వరకూ సేద తీరుతున్నారు. వ్యవసాయ క్షేత్రం అంటే ఆయనకు మక్కువ. రాజకీయంలో అంచులన్నీచూశారు. పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ కు మిగిలిన రాజకీయ నేతలకు మాదిరిగా పెద్ద లక్ష్యాలు ఏవీ ఉండవు. కానీ తాను స్థాపించిన పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకు వస్తే చాలునన్న భావనలో ఉన్నారు. అందుకే ఈసారి ఎన్నికలలో కేటీఆర్ క్రియాశీలకంగా మారనున్నారు. టిక్కెట్లను కూడా ఆయనే కేటాయించనున్నారు. ఇది ఫైనల్ అంటూ గులాబీ పార్టీలే అభిప్రాయపడుతున్నాయి.

# బేగంపేటలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్.

కమాన్ పూర్,. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో శుక్రవారం జై భీమ్ జై బాపు జై సంహిదాన్ కార్యక్రమాన్నిరామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మరియు రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం మరియు బేగంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో తాజా మాజీ ఎంపీపీ అరేల్లి దేవక్క – కొమరయ్య గౌడ్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ తాజా మాజీ ఎంపీపీ రేల్లి దేవక్క – కొమరయ్య గౌడ్ గారు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపర్చే విధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్వల శంకర్ యూత్ అధ్యక్షులు ఊదరి కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరకొప్పుల తులసిరాం గౌడ్ తీగల రాజమల్లు శ్రీరాముల కుమార్ యాదవ్ బొంతల సదానందం కొత్తూరి మోహన్ సుద్దాల కిరణ్ లక్కార్తి మల్లయ్య గుండా శ్రీనివాస్ రేణికుంట్ల కొమురయ్య రేగళ్ళ రాజేశం అనవేణ రాజమల్లు మాతంగి కుమార్ రంగం దశరథం కందుకూరి శ్యామ్ అమ్మ సారయ్య బరుపటి కొమురయ్య ఆరంద రాజు లక్కార్తీ శ్రీను తాళ్లపల్లి అంజయ్య మరియు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

ఇయ్యాల తెలంగాణ

శనివారం 26-04-2025

# తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం.

సిద్ధిపేట ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)సిద్ధిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాం పల్లి అమర వీరుల స్థూపం నుండి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత పాదయాత్ర చేపట్టారు. అమర వీరుల కు నివాళ్లు అర్పించి.. జెండా ఊపి పాదయాత్ర ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాశ్మీర్ పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుండి పాదయాత్రలో బయలుదేరినటువంటి విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది 27వ తేదీన వరంగల్ లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావాభావ సంబంధం ఉంది. ఆనాటి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష కైనా, 2001లో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైన సందర్భమైన సిద్దిపేటకు పేగు బంధం ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిన నాడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారు. గాలి బుడగ లాంటిది పాలపొంగు లాంటిదని అమాసకు పుట్టింది పున్నానికి పోతది అని కూడా అన్నారు. మనల్ని అన్న వాళ్ళు ఆగమయ్యారు తప్ప టిఆర్ఎస్ పార్టీ ఆగం కాలేదు. చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా చరిత్రలో నిలిచింది. కేసీఆర్ గారి నాయకత్వంలో అంబేద్కర్, గాంధీల మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు బోధించు, సమీకరించు, పోరాడు అని అన్నారు. అదే పద్ధతిలో కెసిఆర్ గారు, ప్రొఫెసర్ జయశంకర్ గారు ప్రజలందరికీ తెలంగాణ ఎందుకు అవసరమో బోధించారు.

**చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది.**

**కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసింది.**

**రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలింది.**

సమైక్యవాదులపై, ఢిల్లీ పెద్దలపై పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారు. 1969లో చాలామంది అమరులయ్యారు. ఎంతోమంది విద్యార్థులు మరణించారు. పోలీస్ కాల్పుల్లో 369 మంది చనిపోయారు. ఆనాటి హింసను దృష్టిలో పెట్టుకొని మలిదశ ఉద్యమంలో కేసీఆర్, గాంధీ చూపిన బాటలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపారు. 14 ఏళ్ల ఉద్యమం, 10 ఏళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం. ఏ పాత్ర అయినా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షం. రాష్ట్ర సాధన కోసం, మన ఆత్మగౌరవం కోసం 14 ఏళు పోరాటం చేసాం. పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సంక్షేమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపాము. ధాన్యం ఉత్పత్తిలో, తలసరి ఆదాయంలో, జిఎస్డిపిలో తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపాము. అంతేకాదు డాక్టర్ల ఉత్పత్తిలో కూడా తెలంగాణ నెంబర్ వన్. తెలంగాణ రాష్ట్రం ప్రారంభించిన పథకాలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చింది, కాంగ్రెస్ చెప్పిన మోసపూరిత మాటలు, అబద్ధపు హామీలు ప్రజలకు అర్థమయ్యాయి. ఓడినా, గెలిచినా ప్రజల పక్షాన, ప్రజల మధ్యలో ఉండి కొట్లాడే పార్టీ బిఆర్ఎస్ మాత్రమే. ఈరోజు ఈ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు కావాలి. ఆరోజు లంకలో రావణుడు చేసే అరాచకాలను ఎదిరించడానికి రామదండు కదిలింది. అలాగే ఈరోజు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలింది. మూడు రోజులపాటు 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గులాబీ దండు రజితోత్సవ సభను విజయవంతం చేయడానికి కదిలిందని అన్నారు. ఈ పాదయాత్ర విజయవంతం చేయడానికి అందరూ క్రమశిక్షణతో ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా నడవాలి. ఎవరికి చిన్న ప్రమాదం కానీ గాయం కానీ జరిగితే నా గుండె బాధపడుతుంది కాబట్టి అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నాను. పాదయాత్రలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను వివరించండి. ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి భోజన సమయంలో మిమ్మల్ని కలుసుకుంటాను. గ్రామాల వారీగా, మండలాల వారీగా, పట్నాల వారీగా టీములు క్రమశిక్షణతో ముందుకు సాగాలి. మీకు అన్ని వసతులను ఏర్పాటు చేస్తాం.

# జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



నిజామాబాద్, ఏప్రిల్ 25 : నిజామాబాద్ జిల్లా జడ్జిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మిని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించి స్వాగతం తెలియజేశారు. ఇరువురు కొద్దిసేపు భేటీ అయ్యి జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ అన్నారు.

# రోజూ రెండుసార్లు మజ్జిగ తాగండి..!

**బరువు తగ్గండి ...!**

**లావుగా ఉండటం**

**తప్పుకాదు. కాని తగ్గటం చాలా అవసరం ...!**

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)అందుకని ఉపవాసం ఉండకూడదు. కానీ ఒళ్ళు పెంచే ఆహారం తినకూడదని తెలుసుకోవాలి. శరీరపు బరువు సమతుల్యమై.. శరీరాకృతి పాడవకుండా ఉండాలంటే.. ఆత్మస్థైర్యం ఉండాలి. ఇంకా శరీరపు బరువును పెంచే నెయ్యి, తీపి పదార్థాలు, పెరుగు, మాంసం, వేపుడు కూరలు, నూనె వస్తువులు ముఖ్యంగా వేరుశెనగ నూనె, దుంపకూరలు, మినుముతో చేసే పదార్థాలు తినకండి. మజ్జిగ ఒళ్ళును పెరగనివ్వదు. రోజూ రెండుసార్లు మజ్జిగ తాగండి. అన్నం తినేముందు కనీసం నాలుగు గంటలు రాగి చెంబులో నిల్వ ఉంచిన నీటిని కొంచెం తాగండి. రోజూ పరగడుపున అరగ్లాసు గోరు వెచ్చని నీళ్ళలో చెమ్చాన్నర తేనె కలుపుకుని తాగండి. మధ్యాహ్నం నిద్రపోకండి. రాత్రి అన్నం తిన్నాక కనీసం వంద అడుగులు నడిచి అప్పుడు పడుకోండి. ఇంకా అర గంట సేపు నడవటం, సూర్య నమస్కారాలు చేయడం మంచిది. ఇంకా మిరియాలు, అల్లం, పిప్పలి, ఉసిరికాయ, నిమ్మకాయ, జీలకర్ర, ధనియాలు, వాము.. వీటిని ఆహారంలో చేర్చుకోవాలి. చారు, కూర, పుదీనా చట్నీలో వీటిని చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చునని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

# రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ నల్లగొండ జిల్లా జైలు సందర్శన



రామగిరి , ఏప్రిల్ 25 : రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జైలును సందర్శించారు. జైలులోని అన్ని బ్యారక్స్ ను, వంట గదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాన్ని అన్నింటిని పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు. జైలులో సౌకర్యాలన్నీ పరిశీలించడం జరిగిందని, నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ముఖ్యంగా ఖైదీలకు భోజనం, ఇతర సౌకర్యాలు బాగున్నట్లు తెలిపారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. నియమ నిబంధనల ప్రకారం జిల్లా జైలును బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ ఖైదీల వివరాలు, సౌకర్యాలు, ఏర్పాట్లు తదితర వివరాలను తెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జైలు సూపరింటెండెంట్ వెంట జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు. అంతకుముందు ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేశ్, డీఎస్పి శివరామిరెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టళ్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

# ఉగ్రవాద చర్యలను ఉపేక్షించరాదు..నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ముస్లిముల నిరసన ర్యాలీ




నాగర్ కర్నూల్ / దేవరకద్ర : దేశంలో ఉగ్రవాద చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని ముస్లిం సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం నమాజ్ అనంతరం కశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ నాగర్‌కర్నూల్ పట్టణ ముస్లిం యువకుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు హబీబుర్ రెహమాన్, యాకుబ్ బావజీర్, మహమ్మద్ ఖాదర్, మహ్మద్ నిజాం, మహమ్మద్ ఖాజా బాబా తదితరులు మాట్లాడారు. అకారణంగా 26 మంది అమాయకులు ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని వారన్నారు. దేశంలో ఉగ్రవాద చర్యలకు ఉసిగొల్పుతున్న పాకిస్తాన్ లాంటి దేశాలపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని వారన్నారుఅమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఉగ్రవాదుల చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ భూమిపై జీవించే హక్కు ప్రతి ఒక్కరిపై ఉందని అలాంటి హక్కులను హరించే ఉగ్రవాదులను ఉపేక్షించకూడదని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడడానికి ముస్లిం యువత ముందుకు వస్తారని , మిలిటరీలో ముస్లిములకు స్థానం కల్పించి పాకిస్తాన్ తో పోరాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, ముస్లిం యువజన సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు. పహాల్గం ఉగ్ర దాడికి నిరసనగా దేవరకద్ర మండల కేంద్రంలోని జమియా మజీద్‌లో శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో పర్యటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకులైన పర్యటకులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మ శాంతి కలగాలని మౌనం పాటించారు. యావత్ భారత వాణి ఇలాంటి ఘటనలను ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు సయ్యద్ గౌస్, ఎం డి ఖదీర్ పాషా, ఎండీ జమీల్, ఖాజా కుతుబుద్దిన్, ఎండీ అయూబ్, ఖాదర్ సాహెబ్ జాహీద్, ఖలిద్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సుందరకాండ ఏకపాత్రాభినయం.

కమాన్ పూర్ ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్) కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయం వద్ద శ్రీమాన్ సోమేశ్వర శర్మ, ప్రదర్శన హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో సుందరకాండ ఏక పాత్రాభినయం నృత్య ప్రదర్శన ఎంతో అలరించింది. గురువారం రాత్రి సుమారు రెండు గంటల పాటు సుందరకాండ ఏకపాత్ర నృత్య ప్రదర్శనకు వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు ప్రజలు హాజరై వీక్షించారు. ఎంతో ప్రావీణ్యత గల శ్రీమాన్ సోమేశ్వర శర్మ వందలాది ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని అలాగే లండన్ మరియు అమెరికా ప్రాంతాల్లో తమ ప్రదర్శన ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా సోమేశ్వర శర్మను కమాన్ పూర్ హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, చిర్రసత్యం, సూర భాస్కర్, బొజ్జ చారి కొమ్ము శ్రీనివాస్ తో పాటు హనుమాన్ దీక్షపరులు కొట్టే శంకరయ్య, సజ్జనపు చొక్కయ, అవునూరి కిరణ్, కొట్టే సత్తయ్య, కదారి రమేష్ ఇత్తాయితలు పాల్గొన్నారు.

# కీసరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కీసర, ఏప్రిల్ 25 : రైతులు పండించిన పంటలు కొనడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కీసర మండల కేంద్రంలో కీసర ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో రైతులు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి సంవత్సరం కీసరలోని ప్రాథమిక సెంటర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తున్నామన్నారు. రైతులకు తమ సహకార సంఘం నుంచి సబ్సిడీ కింద విత్తనాల నుంచి మొదలు పెడితే పండించిన పంటలను కూడా కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకే ధాన్యాన్ని కొనగోలు చేస్తుందన్నారు.



# సవతి తల్లికి ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వరా?.. ఐఏఎఫ్ రూల్స్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: సవతి తల్లికి ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాలా వద్దా అన్న అంశాన్ని తేల్చనున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. భారతీయ వైమానిక దళంలో ఫ్యామిలీ పెన్షన్ రూల్స్ ఎలా ఉన్నాయో తెలుసుకోనున్నట్లు కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సూర్య కాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఇవాళ వాదనలు విన్నది. ఓ సవతి తల్లి ఆరేళ్ల చిన్నారిని పెంచి పెద్ద చేసింది, అయితే వైమానిక దళంలో ఉద్యోగం సంపాదించిన ఆ వ్యక్తి మరణించాడు. కానీ సవతి తల్లి కావడం వల్ల ఆమెకు ఫ్యామిలీ పెన్షన్ ఇచ్చేందుకు ఐఏఎఫ్ నిరాకరించింది. దీంతో ఆమె కోర్టును ఆశ్రయించింది.



ఆ కేసు వాదనల సమయంలో కోర్టు కొన్ని ప్రశ్నలు వేసింది. తల్లి అనే పదానికి విశాలమైన అర్థం ఉన్నదని, నేటి రోజుల్లో ప్రపంచం చుట్టూ ఎంతో జరుగుతోందని, కన్నతల్లి ఒక్కరే పిల్లల్ని పెంచడం లేదని కోర్టు అభిప్రాయపడింది. కన్న తల్లి చనిపోయినప్పుడు, సవతి తల్లి పెంచిందని, అలాంటప్పుడు ఆమె తల్లి కాదా అని జస్టిస్ సూర్య కాంత్ అడిగారు. ఈ కేసులో విచారణను ఆగస్టు 7వ తేదీకి వాయిదా వేశారు. జయశ్రీ అనే మహిళ 2021లో ఆర్మ్డ్ ఫోర్సెస్ ట్రిబ్యునల్‌లో కేసు దాఖలు చేసింది. పెంచిన కొడుకు చనిపోవడంతో ఆమె ఫ్యామిలీ పెన్షన్ కోసం ఎదురుచూసింది. కానీ ఐఏఎఫ్ తన రూల్స్ ప్రకారం ఆ తల్లికి పెన్షన్ ఇవ్వలేకపోయింది. దీన్ని ఆమె కోర్టులో సవాల్ చేసింది.

# బీఆర్ఎస్ సభకు దండులా కదలాలి : లింగాల కమల్ రాజు

మధిర, ఏప్రిల్ 25 : ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ మహాసభకు దండులా కదలాలి వచ్చి విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు.



శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ పరిధి లోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..పార్టీ అధినేత ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రూట్ మ్యాప్ ఇచ్చిన ఆధారంగా వాహనాలను రెండో జోన్‌లోని పార్కింగ్‌కు తరలించాలన్నారు. కార్యకర్తలకు ముందస్తుగా సమాచారం ఇచ్చి బస్సుల్లో ఎక్కే విధంగా నాయకులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వర్‌రావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, చావా వేణుబాబు, వంకాయలపాటి నాగేశ్వర్‌రావు, యన్నంశెట్టి అప్పారావు, ఆళ్ల నాగబాబు, సయ్యద్ ఇక్బాల్, కొత్తపల్లి నరసింహారావు, ఉమామహేశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

**వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు**

**అంకరి కుమార్**

మంథని ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)కశ్మీర్ లోని పహల్గాంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు అతిక్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సంతోష్, విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎం ఎస్ రెడ్డి, ఎక్కేటి మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, హరీష్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రావుల తిరుమల్ తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షులు కూర కోటేష్ సభ్యులు పాల్గొన్నారు.

ఇయ్యాల తెలంగాణ



# అఘోరి అరెస్ట్... విచారణ... హై డ్రామా..

మెదక్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)ఘోరీ.. తెలుగు రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా హల్‌చల్ చేస్తోంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన యువకుడు శ్రీనివాస్ అఘోరీగా మారినట్లు ప్రచారం చేసుకుంటున్నాడు. శ్మశానంలో పూజలు, రోడ్లపై హల్‌చల్ చేస్తూ.. పోలీసులను, సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాడు. ఇటీవల ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అఘోరిపై పోలీసులకు ఫిర్యాదులు అందడంతో అరెస్టు చేశారు. అతడిని జైలుకు తరలించే క్రమంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.తెలుగు రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా హల్‌చల్ చేస్తున్న అఘోరీ తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి. అతడి వయసు 27 ఏళ్లు. కేదార్‌నాథ్‌లో సాధువుగా జీవిస్తున్నాడు. అతను తన కలలో 'అర్ధనారీశ్వర' రూపాన్ని చూసినట్లు పేర్కొన్నాడు, దీని స్ఫూర్తితో లింగ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవాలని నిర్ణయించాడు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరిగినట్లు వైద్యులు గుర్తించారు.చెన్నైలో మొదటి శస్త్రచికిత్స..మొదటి దశలో, అతని శరీరం నుంచి కొన్ని పురుష అవయవాలు (పురుష జననేంద్రియాలు) తొలగించబడ్డాయి. ఈ శస్త్రచికిత్స తర్వాత అతను ఇండోర్‌కు తిరిగి వచ్చి, తన ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి అధికారిక పత్రాలను నవీకరించాడు.జూన్ 28, 2024న, ఇండోర్‌లోని భండారీ హాస్పిటల్‌లో డాక్టర్ అశ్విన్ దాస్ (ప్లాస్టిక్, కాస్మెటిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్) నేతృత్వంలో ఐదు గంటల పాటు జరిగిన శస్త్రచికిత్సలో అతను పురుషుడి నుంచి స్త్రీగా పూర్తిగా మార్పిడి చెందాడు. ఈ శస్త్రచికిత్స విజయవంతమైనట్లు వైద్యులు ప్రకటించారు. అయితే, వైద్యులు అతను 'అర్ధనారీశ్వర' రూపాన్ని సాధించినట్లు పేర్కొన్న ఊహాగానాలను ఖండించారు, ఇది కేవలం లింగ మార్పిడి శస్త్రచికిత్స అని స్పష్టం చేశారు.అఘోరీలు శైవ సంప్రదాయంలో భాగమైన సాధువులు, వారు సాంప్రదాయిక సామాజిక నిబంధనలను తిరస్కరించి, ఆధ్యాత్మిక మోక్షం కోసం తీవ్రమైన సాధనలు చేస్తారు. అఘోరీ సంస్కృతిలో 'అర్ధనారీశ్వర' ఒక పవిత్ర భావన, ఇది పురుష, స్త్రీ శక్తుల సమన్వయాన్ని సూచిస్తుంది. ఈ సాధువు తన లింగ మార్పిడిని ఈ ఆధ్యాత్మిక ఆదర్శంతో ముడిపెట్టినప్పటికీ, ఇది అఘోరీ సంప్రదాయంలో సాధారణ ఆచారం కాదు. అఘోరీలు సాధారణంగా శారీరక మార్పుల కంటే మానసిక, ఆధ్యాత్మిక సాధనలపై దృష్టి పెడతారు.లింగ మార్పిడి శస్త్రచికిత్స లేదా జెండర్ అఫర్మేషన్ సర్జరీ, ఒక వ్యక్తి యొక్క శారీరక లక్షణాలను వారి లింగ గుర్తింపుకు అనుగుణంగా మార్చే వైద్య ప్రక్రియ. ఈ సాధువు విషయంలో, అతను పురుషుడి నుంచి స్త్రీగా మారేందుకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ ప్రక్రియలో సాధారణంగా




ఈ క్రింది దశలు ఉంటాయి.వైద్య పరీక్షలు: శస్త్రచికిత్సకు ముందు, రోగి యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి హార్మోన్ స్థాయిలు, రక్త పరీక్షలు, మానసిక సంప్రదింపులు నిర్వహించబడతాయి. జెండర్ డిస్ఫోరియా (లింగ గుర్తింపు వల్ల కలిగే మానసిక ఒత్తిడి) నిర్ధారణ కీలకం.హార్మోన్ థెరపీ: ఈస్ట్రోజన్, ప్రొజెస్టెరోన్ వంటి హార్మోన్లను నిర్వహించడం ద్వారా స్త్రీ లక్షణాలను పెంపొందించడం. ఈ సాధువు హార్మోన్ థెరపీ తీసుకున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.జైలులో హైడ్రామా..ఇదిలా ఉంటే.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన అఘోరీ శ్రీనివాస్, శ్రీవర్షిణీ కేసు జైలు వరకూ వివాదాస్పదంగా మారింది. మోసం కేసులో అరెస్టయిన అఘోరీ, జైలులో తన భార్య వర్షిణీని తన వద్దే ఉంచాలని రచ్చ చేయడం, ట్రాన్స్‌జెండర్ గుర్తింపు వల్ల జైలు అధికారులు ఎదుర్కొన్న సమస్యలు ఈ కేసును మరింత ఆసక్తికరంగా మార్చాయి.అఘోరీ శ్రీనివాస్, ఒక మహిళా నిర్మాతను పూజల పేరుతో రూ.10 లక్షలు తీసుకుని మోసం చేసిన ఆరోపణలతో మోకిలా పోలీసులచే అరెస్టయ్యాడు. ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు అతన్ని ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రెండు గంటల పాటు విచారణ తర్వాత, అతన్ని చేవెళ్ల కోర్టులో హాజరు చేయగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.సంగారెడ్డి జిల్లాలోని కంది సబ్ జైలుకు తరలించినప్పుడు అఘోరీ శ్రీనివాస్ అరుపులు, కేకలతో హైడ్రామా సృష్టించాడు. తన భార్య శ్రీవర్షిణీని తనతోనే ఉంచాలని, ఆమె లేకుండా తాను ఉండలేనని గట్టిగా అరిచాడు. అతని ప్రవర్తనతో జైలు సిబ్బంది, పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అఘోరీ తన భార్యతో ఒకే బ్యారక్‌లో ఉండాలని డిమాండ్ చేయడం వివాదానికి కారణమైంది.రిమాండ్ ప్రక్రియలో భాగంగా అఘోరీని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించగా, వైద్యులు అతన్ని ట్రాన్స్‌జెండర్‌గా గుర్తించారు. ఈ గుర్తింపు కారణంగా కంది సబ్ జైలు అధికారులు అతన్ని జైలులోకి అనుమతించడానికి నిరాకరించారు. అఘోరీని మహిళా ఖైదీల బ్యారక్‌లో ఉంచాలా, పురుష ఖైదీల బ్యారక్‌లో ఉంచాలా అనే సందిగ్ధంతో జైలు అధికారులు పోలీసులకు తిరిగి అప్పగించారు. మరోసారి లింగ నిర్ధారణ పరీక్షల తర్వాత, కోర్టు సూచనల మేరకు అఘోరీని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతోపాటు అరెస్టయిన శ్రీవర్షిణీ, తన తల్లిదండ్రులతో వెళ్లేందుకు నిరాకరించింది. దీంతో ఆమెను హైదర్‌షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ హోంకు తరలించారు. వర్షిణీని తనతో జైలులో ఉంచాలని అఘోరీ చేసిన డిమాండ్ పోలీసులకు సవాలుగా మారింది. వర్షిణీ కుటుంబం, ఆమెను అఘోరీ మాయమాటలతో బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని ఆరోపిస్తోంది, ఇది ఈ కేసుకు మరో కోణాన్ని జోడించింది.అఘోరీ రచ్చ మధ్యలో, పోలీసులు సహనంతో వ్యవహరించారు. అఘోరీ తన భార్యతో కలిసి విచారణలో సహకరిస్తానని చెప్పడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, అతని ట్రాన్స్‌జెండర్ గుర్తింపు, జైలు బ్యారక్ సమస్య, వర్షిణీతో సంబంధం వంటి అంశాలు ఈ కేసును సంక్లిష్టంగా మార్చాయి.

# మే రాకుండానే మండుతున్న సూరీడు

అదిలాబాద్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా ఎండ తీవ్రత పెరిగిపోయింది. నిప్పుల కొలిమిలా మారిపోయింది. బుధవారం గరిష్టంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో జిల్లాలో ఉదయం నుంచే భానుడు?. భగభగలా మండిపోతున్నాడు.దీంతో జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. గత వారం రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మూడు రోజులుగా అన్ని మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో అధికారులు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేశారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పెళ్లిళ్లు, శుభకార్యాలకు వెళ్లేందుకు కూడా జనాలు జంకుతున్నారు. దాహం తీర్చుకునేందుకు చల్లని శీతల పానీయాల వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత మంది వడదెబ్బకు గురై ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ లోని పలు ప్రాంతాలో ఐదు మంది వడ దెబ్బతో మృతి చెందినట్లు తెలిసింది.ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు కూలర్లు, ఏసీలను విపరీతంగా వాడుతున్నారు. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తల ను పాటిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఇంట్లోంచి బయటకు రావడం లేదు.ఏప్రిల్ నెలలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఉంది. దీంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రానున్న మే మాసంలో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళనలో జనాలు ఉన్నారు. రోహిణి కార్తె నాటికి పరిస్థితి మరింత మారిపోయే అవకాశం ఉంది.ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి?.వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, అధికారులు సూచిస్తున్నారు. తలనొప్పి, వికారం, కళ్లు తిరగడం, వాంతులు చేసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని హెచ్చరిస్తున్నారు. ప్రతీరోజూ 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలని, శీతల పానీయాలకు బదులు మజ్జిగ, నిమ్మ, పండ్ల రసాలు తాగడం ఉత్తమమని అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండలో ప్రయాణం చేయకూడదని సూచిస్తున్నారు.

## భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్

**-నేడు ఆయన వర్ధంతి**



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త మన శ్రీనివాస రామానుజన్. 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన తలిదండ్రులు కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. పన్నెండేళ్ల వయసులోనే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ 'ఆయిలర్' సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను స్వయంగా సాధించాడు. రామానుజన్‌లోని తెలివితేటలను బయటకు తీసుకువచ్చిన గ్రంథం కార్ రాసిన 'సినాప్సిస్', అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసినా అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. అప్పటికే అందులో చాలా సమస్యలు నిరూపించబడ్డాయన్న విషయం తెలియకపోవడంతో వాటిని తన పద్ధతితో సాధించాడు.కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ ఎఫ్.ఎ. పరీక్ష తప్పాడు. తర్వాత మద్రాస్‌లోని వచ్చయ్యప్ప కాలేజీలో చదువుకు చేరాడు. అక్కడ గణితోపాధ్యాయునిగా ఉన్న ఎన్.రామానుజాచారి సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని తనదైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించేవాడు. రామానుజన్ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. తర్వాత రామానుజం 1909లో జానకి అమ్మాళ్‌ను పెళ్లి చేసుకున్నాడు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించేవాడు. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా?వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపాడు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. అక్కడ రాత్రనకా, పగలనకా గణితం పైనే ఏకాగ్రత పెట్టి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టాడు రామానుజన్. ఫిబ్రవరి 28, 1918లో 'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ' గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా, 1918 అక్టోబర్‌లో 'ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి' గౌరవం పొందిన మొదటి భారతీయుడిగా చరిత్రకెక్కాడు. 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. మనదేశ ఔన్నత్యాన్ని జగతికి చాటిన రామానుజన్, అనారోగ్య కారణంగా చివరకు ఏప్రిల్ 26, 1920న అస్తమించాడు. అప్పటికి ఆయన వయసు 33. చివరిదశలో 'మ్యాజిక్ స్క్వేర్', 'ప్యూర్ మాథ్స్‌కు చెందిన నంబర్ థియరీ', 'మాక్ తీటా ఫంక్షన్స్' చాలా ప్రసిద్ధి పొందాయి. వీటి ఆధారంగా ఆధునికంగా కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని 1986-87 రామానుజన్ శతజయంతి ఉత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. రామానుజన్ నోటు పుస్తకాలపై, గణిత సిద్ధాంతాలపై రామానుజన్ ఇనిస్టిట్యూట్‌లో, అమెరికాలోని 'ఇలినాయిస్' యూనివర్సిటీలో నేటికీ రీసెర్చ్ జరుగుతోంది. గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును 'జాతీయ గణితదినోత్సవం'గా ప్రకటించింది.

# ఆపరేషన్ కర్రెగుట్ట...

ఖమ్మం, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్): కర్రెగుట్ట చుట్టూ యుద్ధవాతావరణం నెలకొంది. ఆపరేషన్ కగార్ పేరుతో 20 వేల మంది భద్రతా బలగాలు తెలంగాణ?ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టను చుట్టుముట్టాయి. అదే సమయంలో హెలిక్యాప్టర్ ద్వారా ఆపరేషన్ కూడా నడుస్తోంది. మూడు రోజులుగా ఈ ఆపరేషన్ నడుస్తోంది. కర్రెగుట్టపై దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సీఆర్పీఎఫ్ అనుమానిస్తోంది. కర్రెగుట్టపై ది మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత హిడ్మా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటి వరకు దండకారణ్యంలోని అబూజ్ మడ్ ప్రాంతాన్ని దాదాపుగా స్వాధీనం చేసుకున్నాయి కేంద్రబలగాలు. అబూజ్ మడ్ కు ఆనుకొని కర్రెగుట్ట మొదలవుతుంది.కర్రెగుట్టకు సంబంధించి.. బీజాపూర్ జిల్లాలోని ఊసూరు బ్లాక్, ఆవు పల్లి, పూజారి కాంకేడ్ ప్రాంతాలు ఛత్తీస్ గఢ్?లో ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలకు విస్తరించి ఉన్నాయి. కర్రె గుట్టలపై తెలంగాణలో పాముదూరు, తడపల, జెల్ల, డోలి, చెలిమల, బందారు పల్లి, ముకునూరు గ్రామాలుండేవి. ఈ గ్రామాలను గతంలోనే ఖాళీ చేయించి వారికి వేరే ప్రాంతాల్లో పునరావాసం కల్పించారు. అయితే పెనుగోలు గ్రామస్తులు మాత్రం అక్కడే ఉన్నారు.ఆబూజ్ మడ్ పై కేంద్ర బలగాలు ఆపరేషన్ మొదలు పెట్టగానే మావోయిస్టులు సమీపంలోనే ఉన్న కర్రెగుట్టకు మారినట్టు తెలెస్తోంది. ఇక్కడ డెన్ లు ఏర్పాటు చేసుకొని ఆయుధాలను దాచినట్టు చెబుతున్నారు. ఇక్కడికి పోలీసులు, భద్రతా బలగాలు రాకుండా గుట్ట చుట్టూ ల్యాండ్ మైన్స్ పెట్టినట్టు సమాచారం. పలువురు ఆదివాసీలు వేట కోసం కర్రెగుట్టకు వెళ్లి ఇటీవల మృత్యువాత కూడా పడ్డారు.మావోయిస్టులు కర్రెగుట్టపై డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం అందుకున్న కేంద్ర బలగాలు స్పెషల్ ఆపరేషన్ కు శ్రీకారం చుట్టాయి. మూడు వైపుల నుంచి గుట్టను చుట్టుముట్టాయి. దీంతో పాటు హెలిక్యాప్టర్లు, డ్రోన్ల ద్వారా అణువనువూ తనిఖీ చేస్తున్నాయి. అబూజ్ మడ్ పరిధిలోని ఆదివాసీ గూడేలకు రోడ్లు వేసుకుంటూ ఆపరేషన్ మొదలు పెట్టిన సీఆర్పీఎఫ్ బలగాలు ప్రస్తుతం కర్రెగుట్ట వద్దకు చేరుకున్నాయి. అయితే ఈ ఆపరేషన్ రాష్ట్ర పోలీసులకు సంబంధం లేకుండా జరుగుతోంది. అదే విధంగా ఫారెస్టు అధికారులు సైతం కర్రెగుట్ట వైపు రావద్దంటూ సీఆర్పీఎఫ్ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు స్థానిక పోలీసులు ఎంటర్ అయ్యే అవకాశం లేదు.మావోయిస్టులు కర్రెగుట్టను సేఫ్టీ ప్లేస్?గా భావిస్తున్నారు. ఇదొక గుట్టల సముదాయం.. ఒక గుట్ట దిగగానే కొంత మైదాన ప్రాంతం ఉంటుంది.. ఆ వెంటనే గుట్ట స్టార్ట్ అవుతుంది. గుట్టల కింద సహజ సిద్ధంగా ఉండే బంకర్లు, సొరంగ మార్గాలున్నాయి. ఒక్కో బంకర్ చాలా విశాలంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. సెలయేళ్లు కూడా ప్రవహిస్తూ ఉంటాయి. మూడు కాలాలూ నీటి వసతి ఉంటుందని అంటున్నారు. అయితే అబూజ్ మడ్?ను సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్న దరిమిలా.. మావోయిస్టులు కర్రెగుట్టలను సేఫ్టీ ప్లేస్ గా భావించే భారీ మొత్తంలో ఆయుధాలను తీసుకొని ఇక్కడికి వచ్చి ఉంటారని తెలుస్తోంది. ఇక్కడే డెన్ ఏర్పాటు చేసి ఉంటారనే అనుమానాలున్నాయి.ఆపరేషన్ కగార్?లో భాగంగా కర్రెగుట్టపై బేస్ క్యాంప్ ఏర్పాటు చేసుకొనేందుకు సీఆర్పీఎఫ్, భద్రతా బలగాలు రెడీ అవుతున్నాయి. ఇక్కడ ఆయుధాలను భద్రపర్చిన మావోయిస్టులు తిరిగి వస్తే వారిని పట్టుకోవడమే ఈ బేస్ క్యాంప్ లక్ష్యమని అంటున్నారు. ఈ ఆపరేషన్ మూడు నెలల పాటు కొనసాగుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనా మావోయిస్టుల ఏరివేతలో ఇది అతి పెద్ద ఆపరేషన్ గా చెబుతున్నారు.

# భూ భారతి చట్టం ఆధారంగానే భూముల నిర్వహణ

వరంగల్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)తెలంగాణలో భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ఈ సేవలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. మరోవైపు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారులు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. మండలాల వారీగా వీటిని చేపడుతూ... కొత్త చట్టం ప్రయోజనాలను వివరిస్తున్నారుభూముల నిర్వహణతో పాటు రిజిస్ట్రేషన్ల వంటి అంశాలన్నీ కూడా భూ భారతి పోర్టల్ ఆధారంగానే జరగనున్నాయి. గతంలో ఉన్న ఆర్వోఆర్-2020ను రద్దు కావటంతో... భూ భారతి చట్టం ఆధారంగానే భూముల నిర్వహణ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వంటి ప్రక్రియలో ప్రభుత్వం పలు మార్పులను కూడా తీసుకువచ్చింది.రైతులకు ఇబ్బందులు లేకుండా కొత్త చట్టంలో కీలక సెక్షన్లను పొందుపర్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పట్టా భూముల యజమానుల హక్కుల సంరక్షణతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు కూడా కొత్త చట్టంలో భద్రతాపరమైన సెక్షన్లను ఏర్పాటు చేశారు. పోర్టల్ లో చూస్తే లావాదేవీల నిర్వహణతో పాటు సమాచార సేవలను వేర్వేరుగా పొందుపరిచారు. అయితే ఇందులో నిషేధిత భూముల జాబితాను కూడా పొందుపరిచారు.నిషేధిత భూముల వివరాలను ఇలా చెక్ చేసుకోండి:నిషేధిత భూమి వివరాలు తెలుసుకునేందుకు ముందుగా భూ భారతి అధికారిక పోర్టల్ లోకి వెళ్లాలి.హోం పేజీలో కనిపించే సమాచార సేవల్లోకి వెళ్లాలి. ఇక్కడ నిషేధిత భూములు అనే ఆప్షన్ ఉంటుంది.నిషేధిత భూముల ఆప్షన్ పై క్లిక్ మరో పేజీ ఓపెన్ అవుతుంది.ఇక్కడ జిల్లా, మండలం, గ్రామ వివరాలను నమోదు చేయాలి. అక్కడ సూచించే కోడ్ ను ఎంట్రీ చేయాలి.సబ్మిట్ చేస్తే గ్రామం వారీగా నిషేధిత భూముల వివరాలు డిస్ ప్లే అవుతాయి.నిషేధిత భూములపై లావాదేవీలు నిర్వహించడానికి వీలు ఉండదు.గతంలో ధరణి పోర్టల్ ఉండగానే..ఈ భూముల వివరాలను ప్రత్యేక కాలమ్ లో ఉంచారు. అయితే కొన్ని పట్టా భూములు కూడా ఈ జాబితాలో చేరాయనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. వీటిని పరిశీలించి.. తొలగించే అధికారం కలెక్టర్లకు ఉండేది. అయితే ఈ విషయంలో చాలా ఇబ్బందులు ఉన్నాయనే విమర్శలు వచ్చాయి.

# అంగట్లో సరుకుల్లా బర్త్ సర్టిఫికేట్లు.. రూ.15 వేలు

హైదరాబాద్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్)దేశంలో ఉగ్రదాడి అలజడి రేపిన సమయంలో తెలంగాణలోని కొందరు ఉద్యోగుల తీరు ఆందోళన కలిగిస్తోంది. కొందరు ఉద్యోగులు డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికేట్లు జారీ చేసే స్థాయికి దిగజారడం దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుంది. ప్రభుత్వ యంత్రాంగంలోని కొందరు వ్యక్తులు స్వార్థపూరితంగా వ్యవహరించడం వల్ల దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. వ్యవస్థలోని అవినీతిని, బాధ్యతారాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి.దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఇద్దరు బంగ్లాదేశీయులకు నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులు జారీ చేసి వారు పాస్‌పోర్ట్ పొందేలా చేసిన ఘటనలో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నార్సింగి మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి జి.సుధీర్ కుమార్ , మహ్మద్ ముఖీబ్, టి.సాయి కిరణ్, జి.రంజనీకాంత్ , బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్, రోహన్ షాలను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు హసిబుల్ ఢాకా నుంచి నాలుగేళ్ల క్రితం రూ.25 వేలు చెల్లించి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కతాలో జోవన్ చౌదరి అనే నకిలీ పేరుతో ఆధార్ కార్డు పొందాడు. అక్కడ కరాటే కోచ్‌గా పనిచేస్తూ.. 2023లో మలక్‌పేట్‌కు చెందిన జయాచౌదరితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. తాను కోల్‌కతా పౌరుడినంటూ నమ్మించి ఆమెను వివాహం చేసుకున్నాడు.మలక్‌పేట్‌లో నివాసం ఉంటున్న హసిబుల్.. నార్సింగి మున్సిపాలిటీ ఉద్యోగి సుధీర్‌కు రూ.15,000 లంచం ఇచ్చి నకిలీ జనన ధ్రువీకరణ పత్రం సేకరించాడు. తరువాత ఓటరు కార్డు కూడా పొందాడు. ఇదే మార్గంలో బంగ్లాదేశ్‌కే చెందిన రోహన్ షాకూ నకిలీ బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు ఇప్పించాడు. వీరిద్దరూ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేయగా.. అనుమానాస్పదంగా ఉండటంతో టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. మఫ్టీలో నార్సింగి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన పోలీసులు ఫేక్ బర్త్ సర్టిఫికేట్ కావాలని అడగగానే సుధీర్ అంగీకరించడంతో బండారం బయటపడింది. ఆరుగురు నిందితులను అరెస్టు చేసి మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

# మైనింగ్ ఆఫీసు మూసివేత

మహబూబ్ నగర్, ఏప్రిల్ 25, (న్యూస్ పల్స్) నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ శాఖ కా ర్యాలయానికి అద్దె భవనం దొరకక అవస్థలు తప్పడం లేదు. గత కొద్దికాలంగా ప్రస్తుతం ఉన్న అద్దె భవనంలో కార్యాలయం ఖాళీ చేయాలని యజమానులు ఒత్తిడి తేవడంతో అధికారులు అయోమయంలో పడ్డారు. గత ప్రభుత్వం అన్ని శాఖలకు ఉమ్మడిగా జిల్లా ల్లో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మించినప్పటికీ ఆ కార్యాలయంలో మైనింగ్ శాఖకు భవనాన్ని కేటాయించకపోవడంతో చాలాకాలంగా మార్కెట్ యార్డ్ సమీపంలోని అదే భవనంలోనే మైనింగ్ శాఖను కొనసాగించారు. గత కొన్ని నెలలపాటు ఖాళీ చేయా లని ఒత్తిడి తెచ్చినప్పటికీ అధికారులు స్పం దించకపోవడంతో గత రెండు రోజుల క్రితం అద్దె భవనం యజమానులు కార్యాలయానికి ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్ వంటివి తొలగించారు.కార్యాలయానికి సేవ లు అందుకునే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఆయా రెంట్ బిల్డింగ్ కోసం అన్వేషణ జరుగుతున్నప్పటికీ రెంట్ ధర ఎక్కువగా చెబుతుండడంతో అధికారులు అయోమయంలో పడ్డారు. ప్రభు త్వం నిర్మించిన పాత కలెక్టరేట్ భవనం, ప్రస్తుత కలెక్టరేట్ భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ కొన్ని కార్యాలయాలు నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని విమర్శలు ఉన్నాయి.ప్రస్తుతం అద్దె భవనం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మైనింగ్ శాఖ కార్యాలయానికి కూడా జిల్లా ఉన్నతాధికారులు కార్యాలయాన్ని ఏర్పాటుకు సహకరించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులు.ప్రస్తుతం జిల్లాలో మన ఇసుక వాహనం పథకం అమల్లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో వినియోగదారులు సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ఇసుక ఆన్లైన్ దరఖాస్తులను చేసుకుంటున్నారు. దీంతోపాటు ఆయా వినియోగదారులకు రీచ్ నుం చి ఇసుకను తరలించిన అనంతరం వాటి నివేదికలను ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉం టుంది

ఇయ్యాల తెలంగాణ



# సబ్జా గింజలతో ఫుల్ ఆరోగ్యం.. ఒబేసిటీతో పాటు ఈ సమస్యలకు చెక్!



మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే వాటిలో సబ్జా గింజలు ఒకటి. ఇక ఈ వేసవిలో సబ్జా గింజలు చేసే మేలు అంతా ఇంతా కాదు. వేసవి తాపానికి తల్లడిల్లుతున్న ప్రతిఒక్కరికి సబ్జా గింజలతో బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయి. అధిక వేడితో ఇబ్బంది పడేవారు రోజుకు మూడు సార్లు నానబెట్టిన సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన వేడి నుండి మీ శరీరం చల్లబడి మంచి ఉపశమనం పొందుతారు. అధిక బరువును తగ్గించడానికి సబ్జా గింజలు అధిక బరువుతో సతమతం అయ్యేవారు అనేక ఆనారోగ్య సమస్యలకు లోనవుతుంటారు. వారు సబ్జా గింజల నీళ్లను తాగడం వలన మంచి ప్రయోజనం ఉంటుంది. కేలరీలు తక్కువగా కలిగిన సబ్జా గింజలలో ,ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గిస్తుంది, ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని తగ్గిస్తుంది. అధిక బరువు సమస్య సబ్జా గింజలను తీసుకుంటే పరిష్కారం అవుతుంది. గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది గుండె సంబంధిత వ్యాధులున్న వారికి ఈ సబ్జా గింజలను నానబెట్టి తాగడం వలన గుండె జబ్బుల నుండి విముక్తి పొందుతారు. ఎందుకంటే సబ్జా గింజలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి.బీపీ తగ్గిస్తాయి. రక్త ప్రసరణకు దోహదపడతాయి. ఆర్థరైటిస్ సమస్యలు, శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ సంబంధిత వ్యాధులకు సబ్జా గింజలు చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండేందుకు సబ్జా గింజలు తోడ్పాడుతాయి , చర్మం పై నల్ల మచ్చలు ,మొటిమలు,గజ్జి , తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులున్న వారికి సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన త్వరితగతిన మార్పు వస్తుంది అని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. అరికాళ్ళు పగుళ్ళు ,లేదా అరికాళ్ళలో మంటలు కలిగే వారికి కూడా పగుళ్లను ,మంటలను నియంత్రించడంలో సబ్జా గింజలు పనిచేస్తాయి. సబ్జా గింజలను ఈ పద్ధతులో తగిన మోతాదులో తీసుకోండి శరీరంలో సమస్యలు ఉన్నాయి అని ఎలా బడితే అలా సబ్జా గింజలను ఉపయోగించటం మంచిది కాదు.సబ్జా గింజలను తీసుకోవాలనుకుంటే మినిమం ఒక ఎనిమిది గంటలకు ముందుగా సబ్జా గింజలను నీళ్లలో నానబెట్టి బాగా నాని ఉబ్బిన సబ్జా గింజలను ఒక గ్లాసు నీళ్లలో గాని లేదా చల్లారిన పాలల్లో గాని లేదా నిమ్మకాయ రసంతో కానీ కలిపి తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.

# దేవునికి ఇష్టమైన ఈ పండు తింటే.. శరీరంలో సర్వ రోగాలు మాయం!

వేసవి కాలం వచ్చిందంటే చాలు, మార్కెట్లో రకరకాల పండ్లు దర్శనమిస్తాయి. మామిడి, పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! వీటిలో కొన్ని మనకు బాగా తెలిసినవి, కొన్ని అంతగా తెలియనివి. అలాంటి వాటిలో ఒకటి వెలగపండు. దేవాలయాల్లో దేవుళ్లకు ఈ పండును నైవేద్యంగా సమర్పిస్తారు. ముఖ్యంగా వినాయకచవితి వచ్చిందంటే చాలు.. గణనాథుడికి సమర్పిస్తాం. విఘ్నేశ్వరుడికి ఇది ఎంతో ఇష్టమైన పండు. అలాగే, ఆయుర్వేదం ప్రకారం, ఈ పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. చూడటానికి బూడిద రంగులో గట్టిగా ఉండే ఈ పండు లోపల గుజ్జు మాత్రం తియ్యగా, పుల్లగా, వగరుగా కలిసిన రుచిని కలిగి ఉంటుంది. కొందరికి ఈ రుచి బాగా నచ్చుతుంది, కొందరికి అంతగా నచ్చకపోవచ్చు. కానీ రుచి ఎలా ఉన్నా, వెలగపండు ఆరోగ్యానికి మాత్రం ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో దాగున్న ప్రయోజనాలు తెలిస్తే, మీరు కూడా తప్పకుండా దీన్ని మీ ఆహారంలో చేర్చుకుంటారు. వెలగపండు – పోషకాల నిధి: వెలగపండు కేవలం రుచికరమైన పండు మాత్రమే కాదు, పోషకాల గని కూడా. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, విటమిన్ బి కాంప్లెక్స్, పొటాషియం, కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో అవసరం. జీర్ణక్రియకు దివ్యౌషధం: వెలగపండు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది, తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు దూరమవుతాయి. విరేచనాలు, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడేవారికి వెలగపండు మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. వెలగపండును తరచూ తీసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. శక్తిని పెంచే వెలగపండు: వెలగపండు తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇందులో సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందిస్తాయి. నీరసంగా, అలసటగా అనిపించినప్పుడు వెలగపండు తినడం వల్ల వెంటనే శక్తి లభిస్తుంది. వ్యాయామం చేసే ముందు లేదా తర్వాత వెలగపండు తినడం వల్ల అలసటను తగ్గించుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: వెలగపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలోని తెల్ల రక్త కణాలను ఉత్తేజపరుస్తుంది, తద్వారా ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి వెలగపండు సహకరిస్తుంది. ం చర్మం– జుట్టు ఆరోగ్యానికి: వెలగపండు చర్మం , జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, తద్వారా చర్మం యవ్వనంగా, కాంతివంతంగా ఉంటుంది. మొటిమలు, మచ్చలు, ముడతలు వంటి చర్మ సమస్యలను తగ్గించడంలో వెలగపండు సహాయపడుతుంది. అలాగే, వెలగపండు జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచడానికి కూడా తోడ్పడుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణ: వెలగపండు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటుంది. మధుమేహంతో బాధపడుతున్నవారు వెలగపండును తీసుకోవడం వల్ల కొంతవరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, మధుమేహ రోగులు వెలగపండును తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.



: వెలగపండు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటుంది. కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు వెలగపండును తీసుకోవడం వల్ల కొంతవరకు ఉపశమనం పొందవచ్చు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: వెలగపండు రక్తపోటును తగ్గించడంలో , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిలోని యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. వెలగపండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీనిలోని పొటాషియం, కాల్షియం, ఇనుము వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని వివిధ విధులకు అవసరమైన పోషకాలను అందిస్తాయి.? వెలగపండును ఎలా తీసుకోవాలి? వెలగపండును అనేక విధాలుగా తీసుకోవచ్చు. ఈ పండును పగలగొట్టి గుజ్జును నేరుగా తినవచ్చు. దీని రుచి కొంచెం పుల్లగా, తియ్యగా ఉంటుంది . అంతే కాకుండా ఈ పండు గుజ్జును నీటిలో కలిపి జ్యూస్ లాగా తయారుచేసుకొని తాగవచ్చు. ఇది వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది. వెలగపండుతో పచ్చడి కూడా చేసుకోవచ్చు. ఇది అన్నం, చపాతీ, ఇడ్లీ వంటి వాటితో చాలా రుచిగా ఉంటుంది . ఈ పండు గుజ్జును పెరుగులో కలిపి రైతా తయారుచేసుకోవచ్చు. ఇది వేసవిలో చల్లగా, రుచిగా ఉంటుంది. వెలగపండు రుచి కొంచెం విభిన్నంగా ఉండవచ్చు, కానీ దాని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. ఈ వేసవిలో వెలగపండును తప్పకుండా మీ ఆహారంలో చేర్చుకోండి , దాని ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.

# చింతపండును నెల రోజులు పక్కన పెడితే .. శరీరంలో కలిగే అద్భుత మార్పులు ఇవే!



మన తెలుగు వంటకాలలో చింతపండుది ఓ ప్రత్యేక స్థానం. పులుసు, పచ్చడి, పులిహోర, సాంబార్... ఇలా చెప్పుకుంటూ పోతే చింతపండు లేని వంటగదిని ఊహించుకోవడం కష్టమే. ఆ పుల్లపుల్లని రుచి మన నాలుకకు ఎంతగానో నచ్చుతుంది. మరి అలాంటి చింతపండును ఒక్క నెల రోజులు పూర్తిగా పక్కన పెడితే మన శరీరంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయి? ఇది మంచిదా, కాదా? తెలుసుకోవాలనే ఆసక్తి మీకు కూడా ఉందా? అయితే చదివేయండి. చింతపండును నెల రోజుల పాటు తినడం మానేయడం వల్ల కొన్ని సానుకూల, మరికొన్ని గమనించదగ్గ మార్పులు శరీరంలో కనిపించే అవకాశం ఉంది. అవేంటో చూద్దాం: ” జీర్ణవ్యవస్థలో మార్పులు: ఎసిడిటీ తగ్గుదల: చాలా మందికి చింతపండు ఎక్కువగా తింటే కడుపులో మంట, గ్యాస్, తేన్పులు వంటి సమస్యలు వస్తుంటాయి. ఇందులో ఉండే ఆమ్ల గుణాలే దీనికి కారణం. ఒక నెలపాటు చింతపండును పూర్తిగా మానేయడం వల్ల, ముఖ్యంగా ఎసిడిటీ సమస్యతో బాధపడేవారికి, ఈ సమస్యల నుంచి గణనీయమైన ఉపశమనం లభించవచ్చు. కడుపు ఉబ్బరం కూడా తగ్గే అవకాశం ఉంది. మలబద్ధకంపై ప్రభావం: చింతపండులో ఉండే సహజ గుణాలు కొంతవరకు మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడతాయి. దీన్ని పూర్తిగా మానేయడం వల్ల కొందరిలో జీర్ణక్రియ వేగం కొద్దిగా తగ్గి, మలబద్ధకం సమస్య తలెత్తే అవకాశం లేకపోలేదు. అయితే, ఇది వ్యక్తిగత జీర్ణశక్తిపై ఆధారపడి ఉంటుంది. పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవడం ద్వారా దీన్ని అధిగమించవచ్చు. 5 5 00:00 / 01:59 రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం: చింతపండును తరచుగా బెల్లం లేదా చక్కెరతో కలిపి వంటకాల్లో వాడతాం (ఉదా: పానకం, కొన్ని పచ్చళ్లు). ఇలా చక్కెరతో కలిపి తీసుకున్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. చింతపండుతో పాటు ఈ చక్కెరలను కూడా మానేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలపై కొంత సానుకూల ప్రభావం చూపవచ్చు, ముఖ్యంగా మధుమేహం నియంత్రణలో ఉన్నవారికి ఇది మేలు చేయవచ్చు. అయితే, కేవలం చింతపండు మానేయడం వల్ల మాత్రమే భారీ మార్పులు వస్తాయని చెప్పలేం. దంత ఆరోగ్యం మెరుగుపడే అవకాశం: చింతపండులోని ఆమ్ల గుణం (టార్టారిక్ యాసిడ్) దంతాలపై ఉండే ఎనామిల్‌ను కొద్దిగా దెబ్బతీసే అవకాశం ఉంది. తరచుగా, ఎక్కువగా చింతపండు తినేవారిలో దంతాల సున్నితత్వం పెరగవచ్చు. నెల రోజుల పాటు దీన్ని మానేయడం వల్ల దంతాలపై ఈ ఆమ్ల దాడి తగ్గి, దంత ఆరోగ్యం కొంత మెరుగుపడే ఆస్కారం ఉంది. రుచిలో మార్పు: ప్రతిరోజూ చింతపండు రుచికి అలవాటు పడిన నాలుక, దాన్ని మానేయగానే ఆ పుల్లని రుచిని కోరుకోవచ్చు. ఇతర పుల్లని పదార్థాల వైపు మనసు మళ్లే అవకాశం ఉంది. కొంతకాలం తర్వాత, రుచి మొగ్గలు ఈ మార్పుకు అలవాటు పడవచ్చు. శరీరంలో నీటి శాతం: చింతపండులో పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి. అయితే, సాధారణంగా మనం తీసుకునే చింతపండు పరిమాణం తక్కువే కాబట్టి, దీన్ని మానేయడం వల్ల శరీరంలోని నీటి శాతంలో పెద్దగా తేడాలు రాకపోవచ్చు. అయితే ఈ మార్పులన్నీ అందరిలోనూ ఒకేలా ఉండవని గుర్తుంచుకోవాలి. మీ జీవనశైలి, ఇతర ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఫలితాలు మారవచ్చు. చింతపండు పూర్తిగా అనారోగ్యకరమైనది కాదు. మితంగా తీసుకుంటే దానిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. నెల రోజుల పాటు చింతపండు మానేయాలనుకుంటే, మీ ఆహారంలో ఇతర పోషకభరితమైన పదార్థాలు ఉండేలా చూసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆహార మార్పులు చేసే ముందు, ముఖ్యంగా మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం అత్యంత శ్రేయస్కరం. ఒక నెల చింతపండు మానేయడం వల్ల కలిగే ప్రభావాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. ముఖ్యంగా ఎసిడిటీ సమస్యలు ఉన్నవారికి ఇది కొంత ఉపశమనాన్ని ఇవ్వొచ్చు. అయితే, చింతపండు మన సంప్రదాయ ఆహారంలో ఒక భాగం. దాన్ని పూర్తిగా దూరం పెట్టాలా వద్దా అనేది వ్యక్తిగత నిర్ణయం మరియు ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. మీ శరీరం ఎలా స్పందిస్తుందో గమనించడం ఒక ఆసక్తికరమైన ప్రయోగం కావచ్చు, కానీ సమతుల్య ఆహారం, మితమైన వినియోగం ఎల్లప్పుడూ ఆరోగ్యానికి కీలకం అని మర్చిపోకూడదు.

# ఆల్కహాల్‌లో కూల్ డ్రింక్ కలిపి తాగితే గుండె ఆరోగ్యానికి హానికరమా?

పార్టీలైనా, స్నేహితులతో సరదాగా గడిపే సమయమైనా చాలామందికి ఆల్కహాల్ తో పాటు కూల్ డ్రింక్ లేదా సోడా కలుపుకుని తాగడం ఒక అలవాటు. ముఖ్యంగా మద్యం ఘాటైన రుచిని ఇష్టపడని వారు, కొత్తగా తాగడం మొదలుపెట్టిన వారు ఇలా చేస్తుంటారు. కూల్ డ్రింక్ తీపిదనం, రకరకాల ఫ్లేవర్లు మద్యం రుచిని తెలియకుండా చేస్తాయి, తాగడాన్ని సులభతరం చేస్తాయి. కానీ, ఈ కాంబినేషన్ మీ ఆరోగ్యానికి ఎంత హానికరం అనేది ఎప్పుడైనా ఆలోచించారా? కేవలం రుచి కోసం చేసే ఈ పని, తెలియకుండానే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకు హానికరం? మద్యం మోతాదు తెలియకపోవడం: ఆల్కహాల్‌లో కూల్ డ్రింక్ కలపడం వల్ల అనేక రకాలుగా ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుంది.వాటిల్లోని తీపి, కార్బొనేషన్ (గ్యాస్), ఫ్లేవర్ల వల్ల ఆల్కహాల్ యొక్క అసలైన రుచిని, ఘాటును మార్చేస్తాయి. దీనివల్ల మీరు ఎంత మోతాదులో మద్యం సేవిస్తున్నారో సరిగ్గా అంచనా వేయలేరు. ఫలితంగా, తెలియకుండానే ఎక్కువ మద్యం తాగేస్తారు. ఇది త్వరగా మత్తు ఎక్కువ అవ్వడానికి, కొన్నిసార్లు ఆల్కహాల్ పాయిజనింగ్ కు దారితీసే ప్రమాదం ఉంది. వేగంగా రక్తంలో కలవడం: చాలా కూల్ డ్రింక్స్ లో కార్బొనేషన్ (గ్యాస్ బుడగలు) ఉంటుంది. ఈ కార్బొనేషన్, కడుపు నుండి ఆల్కహాల్‌ను చిన్న ప్రేగులలోకి వేగంగా పంపిస్తుంది. చిన్న ప్రేగులలో ఆల్కహాల్ శోషణ చాలా వేగంగా జరుగుతుంది. దీనివల్ల ఆల్కహాల్ చాలా త్వరగా రక్తంలో కలిసి, మీరు అనుకున్నదానికంటే వేగంగా, తీవ్రంగా మత్తులోకి జారుకుంటారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీయవచ్చు. అధిక చక్కెర మోతాదు: సాధారణ కూల్ డ్రింక్స్‌లో చక్కెర శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆల్కహాల్‌లో ఇప్పటికే కేలరీలు ఉంటాయి. దీనికి తోడు కూల్ డ్రింక్‌లోని అధిక చక్కెర కలవడం వల్ల శరీరంలోకి అనవసరమైన కేలరీలు భారీగా చేరతాయి. ఇది దీర్ఘకాలంలో బరువు పెరగడానికి, ఊబకాయానికి, టైప్–2 డయాబెటిస్ (మధుమేహం) వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ’ డీహైడ్రేషన్ : ఆల్కహాల్ మూత్రవిసర్జనను పెంచి డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. అలాగే, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, కెఫిన్ ఉన్న కూల్ డ్రింక్స్, కూడా డీహైడ్రేషన్‌ను పెంచుతాయి. ఈ రెండూ కలిపి తాగినప్పుడు డీహైడ్రేషన్ సమస్య మరింత తీవ్రమవుతుంది. దీనివల్ల మరుసటి రోజు వచ్చే హ్యాంగోవర్ లక్షణాలు (తలనొప్పి, నీరసం) మరింత తీవ్రంగా ఉంటాయి. దీర్ఘకాలంలో కిడ్నీలపై కూడా భారం పడుతుంది. కెఫిన్ – ఆల్కహాల్ విరుద్ధ ప్రభావాలు: కొన్ని కూల్ డ్రింక్స్ కెఫిన్‌ను కలిగి ఉంటాయి. కెఫిన్ ఒక ఉత్తేజపరిచే పదార్థం, ఆల్కహాల్ ఒక నిషామయమైన పదార్థం. ఈ రెండింటినీ కలపడం వల్ల శరీరానికి తప్పుడు సంకేతాలు అందుతాయి. కెఫిన్ మిమ్మల్ని తాత్కాలికంగా చురుకుగా ఉంచడం వల్ల, మీరు ఎంత మత్తులో ఉన్నారో సరిగ్గా గ్రహించలేరు. ఇది మిమ్మల్ని మరింత మద్యం తాగేలా లేదా రిస్కీ ప్రవర్తనలకు పాల్పడేలా ప్రేరేపిస్తుంది. గుండెపై కూడా ఇది అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. డైట్ కూల్ డ్రింక్స్ కూడా సురక్షితం కాదు: చక్కెర లేని డైట్ కూల్ డ్రింక్స్ కలుపుకుంటే ఫరవాలేదు అనుకుంటే పొరపాటే. కొన్ని అధ్యయనాల ప్రకారం, డైట్ డ్రింక్స్‌లోని కృత్రిమ తీపి పదార్థాలు కూడా ఆల్కహాల్ శోషణను వేగవంతం చేయవచ్చని తెలుస్తోంది. కాబట్టి, చక్కెర లేకపోయినా, వేగంగా మత్తు ఎక్కే ప్రమాదం వీటితోనూ ఉంది. మద్యంలో కూల్ డ్రింక్ కలపడం రుచిగా అనిపించవచ్చు, కానీ ఆరోగ్యానికి ఖచ్చితంగా మంచిది కాదు. ఇది తెలియకుండానే ఎక్కువ మద్యం తాగేలా చేయడం, ఆల్కహాల్‌ను వేగంగా రక్తంలో కలిసేలా చేయడం, శరీరంలో చక్కెర



శాతాన్ని పెంచడం, డీహైడ్రేషన్‌కు గురిచేయడం వంటి అనేక సమస్యలకు కారణమవుతుంది. దీర్ఘకాలంలో ఊబకాయం, మధుమేహం, కాలేయ సమస్యలు, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మద్యం సేవించాల్సి వస్తే, దానిని నీటితో లేదా తక్కువ పరిమాణంలో సోడాతో (చక్కెర లేనిది) కలుపుకోవడం కొంతవరకు మేలు. అయితే, అన్నింటికంటే ముఖ్యమైనది మితంగా సేవించడం లేదా పూర్తిగా దూరంగా ఉండటం. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది, బాధ్యతాయుతంగా వ్యవహరించండి!



# వంశీ ఇంకెన్నాళ్లు...

విజయవాడ, ఏప్రిల్ 25,గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్భయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్భయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకులతోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం.ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ..కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్‌గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి. అయితే.. వైసీపీ విషయానికి వస్తే.. కార్యకర్తలనను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. గత వైసీపీ హయాంలో వలంటీర్లే సర్వస్వంగా అప్పట్లో సీఎం జగన్ వ్యవహరించారు. ఇది పార్టీకి మేలు చేయకపోగా.. ఓడించేసింది. తద్వారా.. పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్న చర్చ ఉంది.ఇంత పరాభవం తర్వాత.. ఒకటి రెండు సార్లు.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నానని జగన్ చెప్పుకొచ్చా రు. కానీ.. నెలలు గడిచిపోతున్నా.. ఆయన కార్యకర్తల విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవడం లేదు. గుర్తింపు అంతకన్నా లేదు. పైగా.. టీడీపీ సహా కూటమి నాయకులు.. కార్యకర్తలపై పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఇదే జరిగితే.. జైలుకు వెళ్తోంది.. కార్యకర్తలు, నాయకులే. కనీసం వారిని పరామర్శించడంలోనూ.. న్యాయపరంగా రక్షణ కల్పించడంలోనూ..వైసీపీ అధినేత విఫలమవుతున్నారు.ఆయా విషయాలను గమనిస్తున్న వైసీపీ కార్యకర్తలు.. ఇప్పుడు ప్లేట్ మార్చేస్తున్నారు. టీడీపీ కానీ.. జనసేన కానీ..కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. సీఎం చంద్రబాబు సైతం..తన ప్రొటోకాల్ ను పక్కన పెట్టి మరీ.. కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి కష్టాల్లో ఉంటున్నవారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. భరోసా కల్పిస్తున్నారు. ఈ పరిణామాలతో వవైసీపీలో అలజడి రరేగింది. ఇంకా పార్టీని నమ్ముకుని ఇక్కడే ఉంటే కష్టమనిభావిస్తున్న వారు.. జెండా మార్చేసేందుకు రెడీ అయ్యారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక మంది కార్యకర్తలు.. గత రెండు రోజుల్లోనే టీడీపీ, జనసేనల బాటపట్టడం గమనార్హం

# ఏపీపీఎస్సీఎస్సీలో 18 నోటిఫికేషన్లు

విజయవాడ, ఏప్రిల్ 25, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీలో ఉద్యోగ నియామక ప్రక్రియలో వేగం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదలైంది.ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్న నోటి ఫికేషన్ల విడుదలకు ఏపీపీఎస్సీ సిద్ధమైంది. ఈ ఏడాది జనవరిలోనే నోటిఫికేషన్లు జారీ చేయాలని భావించినా ఎస్సీ వర్గీకరణ కార్యరూపం దాల్చక పోవడంతో నోటిఫికేషన్లు ఆలస్యమయ్యాయి.ఏపీ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 866 పోస్టుల భర్తీకి సంబంధించి 18 నోటిఫికేషన్లు ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో అటవీ శాఖకు సంబంధించి 814 పోస్టులున్నాయి.ఎస్సీ వర్గీకరణకు తగ్గట్లు అన్ని శాఖల్లో రోస్టర్ పాయింట్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈ కసరత్తు పూర్తవగానే ఏపీపీఎస్సీ నోటి ఫికేషన్ల జారీ చేయాలని భావిస్తోంది.శాఖల వారీగా భర్తీ చేయనున్న ఉద్యోగాలుఅటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 100 ఉన్నాయి. వీటిలో 30 పోస్టులు క్యారీ పార్వర్డ్ పోస్టులుగా ఉ?నాయి.అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టులు 691 ఉన్నాయి. వీటిలో 141 క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఉన్నాయి.డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-2 టెక్నికల్ అసిస్టెంట్: పోస్టులు 13 ఉన్నాయి.వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు 10, దేవాదాయ శాఖలో ఈవో పోస్టులు 7, జిల్లా సైనిక సంక్షేమ అధికారుల పోస్టులు 7, ఇంటర్మీడియట్ విద్యలో లైబ్రేరియన్ పోస్టులు 2, ఉద్యానశాకలో హార్టికల్చర్ పోస్టులు 2, మత్స్య శాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 2, భూగర్భ జలశాకలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు 2, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్యాటగిరీ 2 పోస్టులు 2, మునిసిపల్ శాఖలో సీనియర్ అకౌంటెంట్ పోస్టులు 11, టైపిస్ట్ పోస్టులు 1, అసిస్టెంట్? మోటర్ వెహికల్ పోస్టులు 1 ఉన్నాయి. వీటితో పాటు పలు క్యారీ ఫార్వార్డ్ పోస్టులు ఉన్నాయి.

# అమల్లోకి ఇంటర్ బోర్డులో సంస్కరణలు

గుంటూరు, ఏప్రిల్ 25,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులను ఎంచుకోవల్సి ఉంటుంది. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకున్న ఆరో సబ్జెక్టులో ఉత్తీర్ణత తప్పనిసరి కాదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో తీసుకువచ్చిన అనేక సంస్కరణలపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో బోర్డు ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. ఫస్ట్ ఇయర్‌లో పార్ట్ 1 కింద ఇంగ్లిస్ సబ్జెక్టు ఉంటుంది. పార్ట్ 2 కింద తెలుగు, సంస్కృతం, అరబిక్ ఇలా భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు సబ్జెక్టులు కూడా ఉంటాయి.పార్ట్ 3లో గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి ఎంపీసీ గ్రూపు ఎంపిక చేసుకుంటే గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అయితే విద్యార్థి ఎంపీసీ గ్రూపు తీసుకొని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్, తెలుగు చదువుతూ ఆరో సబ్జెక్టుగా జీవశాస్త్రం తీసుకున్నాడనుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఉండదన్నమాట. అంతేకాకుండా ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టులు పాసైనట్లు మెమో ఇస్తారు. ఒకవేళ ఆరో సబ్జెక్టులోనూ పాసైతే ప్రత్యేకంగా మరో మెమో జారీ చేస్తారు.కానీ పార్ట్2లో తెలుగు, సంస్కృతం, అరబిక్‌లాంటి భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు ఆప్షనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 24 వరకు ఉంటాయి. వీటిల్లో ఏ సబ్జెక్టునైనా విద్యార్థి ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు ఎంపీసీ విద్యార్థి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్ల భాష సబ్జెక్టుతోపాటు జీవశాస్త్రాన్ని ఎంపిక చేసుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తప్పనిసరన్నమాట. వీళ్లు జేఈఈతోపాటు నీట్ పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఒకే కోర్సులో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివేందుకు అర్హత లభిస్తుంది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రశ్నపత్రాల విధానాన్ని మార్పు చేశారు. గతంలోలానే ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. వీటిల్లో పార్ట్ 2లో ఎంపిక చేసిన సబ్జెక్టును చదువుకోవచ్చు. వీటితోపాటు విద్యార్థి ఆసక్తి మేరకు అదనంగా ఆరో సబ్జెక్టు చదువుకోవడానికి వీలుంటుంది.

# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని..?

విజయవాడ, ఏప్రిల్ 26, నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా-హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే ? 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా..



దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.పటేల్ తరహాలోఅమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయా ల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో



పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. "వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. "కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి'' అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగం లోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు" అని తెలిపారు.

# బాబోయ్ ఉచిత ఆర్ టిసి ప్రయాణం పథకం వద్దు

కొడిమ్యాల,ఓ అవ్వా!ఎటుపోతున్న వే సంచులు బాగా పట్టుకుని పోతున్నావు అని అడిగింది లచ్చుమ్మ నర్సమ్మను ఎటు లేదవ్వ గా జగిత్యాల లో ఉల్లిగడ్డలు, ఎల్లి పాయలు ఇక్కడికన్నా అగ్గో అత్తున్నాయట గాడికోయ్యి తీసుకొద్దామని పోతున్నా అని చెప్పింది నర్సవ్వ అయ్యో గట్లనా జర్ర ఆగరాదు నేనుకూడా అత్త సంచులు పట్టుకొని అన్నది లచ్చవ్వ ఇద్దరు కలసి బస్టాండ్ కాడి కెళ్ళి నిలవడి బస్ కోసం ఎదురు సూడంగానే వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న ఎల్లవ్వ కనిపించింది. ఓ ఎల్లవ్వ నువ్వేటు పోతున్నావే బస్సు కాడికచ్చినవ్ అనంగానే ఎటులేదే మీరు మాట్లాడుకునేది ఇన్నానే నేను గూడ ఉల్లి గడ్డలు

కొంకుందామని అచ్చిన అన్నది నీ బస్ ఇంకా అత్తలేదు గీ బస్సు ఎప్పుడు అత్తదో ఏమో అని అటు ఇటు సూడంగానే కట్టే పట్టుకుని అటు ఓ ముసలయ్య అచ్చిండు. అగొ గీ తాతమన రాములు తాత లెక్కనే ఉన్నాడు.ఓ రాములు తాతా ఏడికే పోతున్నావు గీ బస్సు దగ్గరికి అచ్చినవ్ అని అడగంగానే జగితలా పొయ్యత్త బిడ్డా!ఓ రెండు ధోతుల జోడలు కొంకచ్చు కుంటా అని అచ్చిన గాని మమ్మల్ని బస్సు యెడ ఎక్కనిత్తండ్లు మొత్తం ఆడోళ్ళ తోటే నిండి పాయె మేము ఎక్కి నంక నిలువడి నిలవడి సచ్చేంత పనవుతుంది అనగానే ఎల్లవ్వ ఇంకా నయ్యం నీ పని నయ్యముంది ఇప్పుడు, ఇప్పుడు మా ఆడోళ్ళను సూడంగానే బస్సు ఆపకుంటా బుర్రు మని పోతుండ్లు ఆర్టీసీ వాళ్లకు కూడ అర్థమయ్యింది వీళ్లంతా అట్టి పనులకు కూడ బస్సులల్ల తిరుగుతుండ్లని అందుకే గీ ఉచిత పథకం ఏది ఇచ్చిన ప్రజలను మెప్పించే విధంగా ఉండి ప్రజలకు కూడ బాధ్యత కల్పించే విధంగా ఉంటే బాగుంటుంది అని చెప్పు కుంటపోతుంది ఎల్లవ్వ అంతలోనే బస్సు హారన్ వినిపించింది. బస్సు వచ్చి ఆగగానే ఒకళ్ల మీద ఒకళ్ళు పడి బస్సు ఎక్కారు.

# స్పోర్ట్స్ న్యూస్

## కోహ్లీ-రోహిత్ కాస్త తొందరపడ్డారేమో..!

ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అదిరే ప్రదర్శన చేస్తూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో కోహ్లీ ఫామ్ విషయానికొస్తే.. ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఛాంపియన్‌గా నిలపాలనే ఏకైక లక్ష్యంతో అతడు ఆడుతున్నట్లుగా కనిపిస్తోంది. ప్రతి మ్యాచ్‌లోనూ గెలుపు కసి అతడిలో స్పష్టంగా కనిపిస్తోంది. ఓపెనర్ గా బరిలోకి దిగుతోన్న అతడు.. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో కోహ్లీ 65.33 సగటుతో 392 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలు ఉండటం విశేషం.రోహిత్ శర్మ అయితే ఏకంగా తొలి బంతి నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడుతుంటాడు. అయితే ఈ ఐపీఎల్ ప్రారంభంలో అతడు అంతగా ఫామ్ చూపించలేకపోయాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గానే బరిలోకి దిగుతున్న అతడు.. ఒక మ్యాచ్‌లో అయితే బెంచ్‌కే పరిమితం అయ్యాడు. తొలి ఆరు మ్యాచుల్లో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత ఒక్కసారిగా ఫామ్ లోకి వచ్చేశాడు. వరుసగా రెండు హాఫ్ సెంచరీలు (76, 70) బాదాడు. తనకిష్టమైన లెగ్‌సైడ్ సిక్స్‌లను అలవోకగా బాదేస్తున్నాడు. ముంబై కూడా ప్లేఆఫ్స్ రేసులో ముందుకొచ్చేసింది. ఇకపై కూడా రోహిత్ తో పాటు ముంబై జట్టులోని అతర ఆటగాళ్లు కూడా అద్భుతంగా రాణిస్తే.. టోర్నీలో ముందుకెళ్లడం పెద్ద కష్టమేమి కాదు.అయితే వాస్తవానికి గతేడాది టీ20 క్రికెట్ లో రోహిత్, కోహ్లీ ఫామ్ లో లేక విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గతేడాది టీ20 ప్రపంచ కప్‌లోనే మళ్లీ ఫామ్ లోకి వచ్చి టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు రోహిత్. అలానే అదే టోర్నీ ఫైనల్ లో కీలక ఇన్నింగ్స్ (76 పరుగులు) ఆడి జట్టుకు విజయాన్నందించాడు విరాట్. అయితే ఆ తర్వాత ఈ ఇద్దరు పొట్టి క్రికెటర్ కు రిటైర్మెంట్ ప్రకటించేశారు. కానీ ఇప్పుడు ఐపీఎల్ 2025లో వీరిద్దరి ఫామ్ చూస్తుంటే.. కాస్త తొందరపడ్డారేమోనని క్రికెట్ అభిమానులు, మాజీ క్రికెటర్లు అనుకుంటున్నారు. వారిద్దరూ వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోకి దిగాలని కోరుకుంటున్నారు.



## సచిన్ కాదు.. నా ఆరాధ్య క్రికెటర్ అతనే: ధోనీ

టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తన ఆరాధ్య క్రికెటర్ అని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో జియో హాట్‌స్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ధోనీ ఈ విషయాన్ని వెల్లడించాడు. తాను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు ఉన్న గొప్ప ఆటగాళ్లలో గవాస్కర్ ఒకరని ధోనీ గుర్తు చేసుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ నేపథ్యంలో ఈ వీడియోను అధికారిక బ్రాడ్ కాస్టర్స్.. మరోసారి సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ వీడియోలో ధోనీ.. సునీల్ గవాస్కర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'సునీల్ గవాస్కర్ గొప్ప క్రికెటర్. నేను క్రికెట్ ఆడటం మొదలు పెట్టినప్పుడు ఆ తరం క్రికెటర్లలో బాగా వినిపించే ఆటగాళ్లలో సన్నీ భాయ్ పేరు ఒకటి. మరీ ముఖ్యంగా వెస్టిండీస్ పేస్ బౌలర్లను అతను ఆడిన విధానం తీవ్ర చర్చనీయాంశమైంది. వెస్టిండీస్‌లో ఒకరు.. ఇద్దరూ బౌలర్లను కాదు. జట్టులోని భీకరమైన పేసర్లందరిని గవాస్కర్ సమర్థవంతంగా ఎదుర్కొన్న తీరు అందరికి తెలిసిందే. క్రికెట్‌ను మనం జెంటిల్‌మెన్ గేమ్ అని పిలుస్తాం. కానీ ఈ ఆటలో కొనసాగాలంటే.. అందుకు తగ్గ బలం, ధైర్యం కావాలి.సీఎస్కేకు బిగ్ షాక్.. జట్టుకు స్టార్ ఆటగాడు దూరం!"ఊఖ లబ రాఖీఊ: సీఎస్కేకు బిగ్ షాక్.. జట్టుకు స్టార్ ఆటగాడు దూరం!"అందరిలో కొంత భయం ఉంటుంది. భయం లేకుండా ఎవరం ధైర్యంగా ముందడుగు వేయలేం. గవాస్కర్ ప్రదర్శన కూడా ఇలానే ఉండేది. నేను ఆన్ అండ్ ఆఫ్ ఫీల్డ్‌లో చేసినదానికి గవాస్కర్ సంతోషంగా ఉన్నాడు. నేను కూడా తప్పిదాలు చేశాను. కానీ తరుచుగా కాదు. కాబట్టి ఆయన దృష్టిలో నాకు స్టాంప్ లాంటి అనుమతి లభించింది. ఆయన నన్ను ఆటోగ్రాఫ్ అడగడం నా మనసును హత్తుకుంది. ఆయన ఆటోగ్రాఫ్ అడిగిన క్షణం కాస్త ఆశ్చర్యానికి గురయ్యాను. ఆ తర్వాత ఆటోగ్రాఫ్ ఇచ్చాను.'అని ధోనీ గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2023 సీజన్ సందర్భంగా ధోనీని గవాస్కర్ ఆటోగ్రాఫ్ అడిగి తీసుకున్నాడు. తన షర్ట్‌పై మరి సైన్ చేయించుకున్నాడు.



## ఆ ఆటగాడికి అభిమానిగా మారిన సురేష్‌రైనా.. ఎవరంటే?



సంజూ శాంసన్ గాయపడిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. వైభవ్ సూర్యవంశీకి లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. వైభవ్ మొదటి బంతికే సిక్స్ కొట్టి ఆటను ప్రారంభించాడు. అనంతరం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తన చిన్న ఇన్నింగ్స్ తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ముఖ్యంగా టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా వైభవ్ బ్యాటింగ్‌కు మంత్రముగ్ధుడయ్యాడు.ఎఖఞ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?ఎఖఞ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?ఆర్సీబీపై వైభవ్ ఫియర్‌లెస్ బ్యాటింగ్ ను చూసిన సురేష్ రైనా ఒక పాట పాడటం ప్రారంభించాడు. వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 14 సంవత్సరాలు మాత్రమే అని.. కానీ అతని స్వభావం, నిర్భయమైన శైలి, ఆటను అర్థం చేసుకోవడం, ప్రశాంతమైన శరీర భాష వైభవ్ అనుభవజ్ఞుడైన ఆటగాడని చూపిస్తాయని సురేష్ రైనా అన్నాడు. వైభవ్ ఆడేందుకు సిద్ధంగా ఉంటాడని.. ఎప్పుడూ భయపడడంటూ చెప్పుకొచ్చాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో వైభవ్ సూర్యవంశీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్ లో వైభవ్ 2 సిక్సర్లు కూడా కొట్టాడు. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీని తమ జట్టులోకి రూ.1.1 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిందని తెలిసిందే. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు.ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే..రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో రాజస్థాన్ మంచి ఆరంభాన్ని ఇచ్చింది కానీ చివరి ఓవర్లలో ఆ జట్టు పతనమైంది. ఈ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయాన్ని సాధించింది.

## హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి.. పాక్ ఉప ప్రధానిపై ఆ దేశ క్రికెటర్ ఫైర్!


జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఘటనపై పాకిస్థాన్ ఉపప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలాంటి ప్రకటనల వల్ల దేశమంతా బాధపడుతోందని కనేరియా వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య సమరయోధులు' అంటూ ప్రేలాపనలు చేసిన పాక్ ఉపప్రధానిపై డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు.ఎఖఞ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?ఎఖఞ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?దీనిపై స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మద్దతిస్తున్నాం.. ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు అయిందని డానిష్ కనేరియా తీవ్రంగా మండిపడ్డాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై డానిష్ ప్రశ్నల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసందే. దీంతో పాటు ఉగ్రవాదులను కాపాడటంతో పాటు ఆశ్రయం కల్పించడంపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాకిస్థాన్ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదని స్పష్టం చేశాడు.అయితే అందరికీ ఆశ్చర్యం కలిగించే విధంగా పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ వారిని 'స్వాతంత్ర్య సమరయోధులు' సంభోదించడం గమనార్హం. ఈ వ్యాఖ్య పట్ల కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇషాన్ దార్ ప్రకటనను 'అవమానకరమైనది' అని అభివర్ణించాడు. ఇది ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్లు బహిరంగంగా అంగీకరించిందని పేర్కొన్నాడు.ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ, "ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు కావచ్చు" అని ఇషాక్ దార్ అన్నారు. అంతకుముందు, ఈ విషయంపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మౌనంగా ఉండటాన్ని కూడా కనేరియా విమర్శించారు. ఆయన 'ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని, వారిని పెంచుతున్నారని' డానిష్ కనేరియా ఆరోపించారు.మాజీ క్రికెటర్ ఉగ్రవాదం పట్ల తన దేశ ప్రభుత్వ వైఖరి గురించి చాలా గట్టిగా మాట్లాడాడు. వారిని రక్షించడం, ఆశ్రయం కల్పించడంపై బహిరంగంగా విమర్శించాడు."నేను పాకిస్తాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. పాకిస్తాన్ ప్రజలు ఉగ్రవాదం చేతిలో ఎక్కువగా నష్టపోయారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే లేదా అమాయకులు హత్యకు గురైనప్పుడు మౌనంగా ఉండే నాయకత్వానికి వారు అర్హులు కాదు. శాంతి కోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. నేను ఒకప్పుడు పాకిస్తాన్ జెర్సీని గర్వంగా ధరించాను. నేను క్రికెట్ మైదానంలో నా చెమట, రక్తాన్ని చిందించాను. కానీ చివరికి, పహల్గామ్ దాడి బాధితుల మాదిరిగానే నాపై కూడా ఎలాంటి తేడా లేకుండా వ్యవహరించారు – కేవలం హిందువు అనే కారణంగానే లక్ష్యంగా చేసుకున్నారు. ఉగ్రవాదాన్ని సమర్థించే వారికి సిగ్గుండాలి. హంతకులను రక్షించే వారికి సిగ్గుండాలి. నేను నిజానికి అండగా నిలుస్తాను.

## ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామంటూ అంగీకరించినట్లే.. పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలపై డానిష్ కనేరియా ఫైర్



పెహల్‌గామ్‌లో ఉగ్రదాడిపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ప్రధాని ఇషాక్ దార్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదుల్ని 'స్వాతంత్ర్య సమరయోధులు' గా ఆయన అభివర్ణించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదమయ్యాయి. ఆయన వ్యాఖ్యలపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తాజాగా స్పందించారు. ఈ మేరకు ఇషాక్ దార్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ఉప ప్రధాని వ్యాఖ్యలు ఉగ్రవాదుల్ని ప్రోత్సహిస్తున్నామంటూ అంగీకరించినట్లే అని పేర్కొన్నారు. 'పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్.. ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులు అంటూ సంబోధించారు. ఇది అవమానకరమైనది. అంతేకాదు.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించడమే' అని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కనేరియా పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.అంతకు ముందు పాక్ ప్రధానిపై కనేరియా నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. కశ్మీర్ పెహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని ఎక్స్‌లో తీవ్రంగా ఖండించిన కనేరియా పాక్ ప్రధానిపై నిప్పులు చెరిగారు. 'పెహల్‌గామ్ దాడిలో పాకిస్థాన్ ప్రమేయం లేకుంటే ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఎందుకు ఖండించలేదు. ఈ ఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నారు. సరిహద్దుల్లో భద్రతా బలగాలను ఎందుకు అప్రమత్తం చేశారు. నిజమేంటో మీకు తెలుసు. ఉగ్రవాదులను మీరు పెంచి పోషిస్తున్నారు' అని అన్నారు.

## పాక్ అథ్లెట్ హర్షద్ నదీమ్‌కు ఆహ్వానం.. వివాదంపై వివరణ ఇచ్చిన నీరజ్ చోప్రా



న్యూఢిల్లీ: జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ మెడల్ విజేత నీరజ్ చోప్రాక్లారిటీ ఇచ్చారు. బెంగుళూరులో జరిగే ఈవెంట్‌కు పాకిస్థాన్ జావెల్ త్రోయర్ హర్షద్ నదీమ్‌ను ఆహ్వానించిన ఘటనపై స్పందించారు. కశ్మీర్‌లో ఉగ్రదాడి జరగడానికి ముందు తాను ఆ ఆహ్వానం పంపినట్లు నీరజ్ తెలిపాడు. నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ త్రో ఈవెంట్‌కు రావాలని నదీమ్‌కు ఆహ్వానం పంపారు. కానీ ఆహ్వానం పంపిన రెండు రోజుల వ్యవధిలోనే ఉగ్రవాదులు కశ్మీర్‌లో దాడికి పాల్పడ్డారు. దీంతో నీరజ్ చోప్రాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇక సోషల్ మీడియాలో నీరజ్ ఫ్యామిలీపైన కూడా ట్రోల్స్ మొదలయ్యాయి.ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్ ద్వారా ఉత్తమ అథ్లెట్లను ఇండియాకు తీసుకురావాలన్నదే తన ఉద్దేశం అని, వరల్డ్ క్లాస్ స్పోర్టింగ్ ఈవెంట్‌లను నిర్వహించాలని భావిస్తున్నామని, సోమవారం రోజే అథ్లెట్లకు అందరికీ ఆహ్వానాలు వెళ్లాయని, పెహల్గామ్ దాడికి రెండు రోజుల ముందే ఆహ్వానాలు పంపినట్లు నీరజ్ తన ఎక్స్ అకౌంట్‌లో చెప్పాడు. ఉగ్రదాడి ఘటన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు.. తమ కుటుంబాన్ని బాధించినట్లు చెప్పాడు. దేశ గౌరవాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన తనకు ఇప్పుడు సమాధానం ఇచ్చుకోవాల్సి వస్తోందని, తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం నిరుత్సాహానికి గురి చేస్తున్నదని, మేం చాలా సాధారణ వ్యక్తులమని, మరో విధంగా తమను చిత్రీకరించవద్దు అని నీరజ్ చోప్రా తెలిపాడు.తన గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న మీడియాను నీరజ్ తప్పుపట్టాడు. తన మౌనాన్ని అంగీకరంగా భావించరాదు అని, ఒకప్పుడు తన తల్లిని పొగిడిన వాళ్లే ఇప్పుడు విమర్శిస్తున్నారని పేర్కొన్నాడు. దేశం గర్వించే విధంగా, ప్రపంచం గుర్తించే విధంగా మరింత కఠినంగా పనిచేయనున్నట్లు చెప్పారు.నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌ను మే 24వ తేదీన బెంగుళూరులో నిర్వహించనున్నారు. అయితే ఆ టోర్నీలో పాల్గొనడం లేదని పాక్ అథ్లెట్ హర్షద్ నదీమ్ స్పష్టం చేశారు. ఏషియన్ చాంపియన్‌షిప్ కోసం శిక్షణా కార్యక్రమంలో పాల్గొనున్నట్లు చెప్పారు. మే 27 నుంచి 31 వరకు జరిగే ఏషియన్ చాంపియన్‌షిప్‌లో నదీమ్ పాల్గొననున్నాడు. దీని కోసం ఆయన మే 22వ తేదీన దక్షిణ కొరియా వెళ్లనున్నాడు.

## రాబోయే 78,000 ఏళ్లు కూడా మార్పేమి ఉండదు.. ఉగ్రదాడి నేపథ్యంలో సునీల్ గవాస్కర్ కామెంట్

న్యూఢిల్లీ: మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. బెంగుళూరులో గురువారం ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో ఆయన మాట్లాడుతూ కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భారతీయులపై ఆ ఘటన తీవ్ర ప్రభావం చూపిందన్నారు. దాడికి పాల్పడిన కుట్రదారుల్నిఓ ప్రశ్న అడగాలనుకుంటున్నానని, ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్న వారిని కూడా ఓ ప్రశ్న వేయాలనుకుంటున్నానని, ఈ ఫైటింగ్‌తో ఏం సాధించామని, గత 78 ఏళ్లలో ఒక్క ఇంచు భూమి కూడా మారలేదని, అంటే రాబోయే 78 వేల ఏళ్లకు కూడా ఎటువంటి మార్పు ఉండబోదని , మరి అలాంటప్పుడు శాంతియుతంగా ఎందుకు జీవించడం లేదని గవాస్కర్ ప్రశ్నించారు. దేశాన్ని ఎందుకు బలోపేతం చేయడం లేదని అడగారు. స్టార్ స్పోర్ట్స్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు. దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకున్నది. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. దీన్ని పాకిస్థాన్ సిరీయస్‌గా తీసుకుని.. దౌత్య సంబంధాలను బ్రేక్ చేసింది.





# సినిమా



## అందుకే ఆ రోజు అలా మాట్లాడా..

లేడీ సూపర్ స్టార్ గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన విజయశాంతి కెరీర్లో ఎన్నో మంచి మంచి సినిమాలొచ్చాయి. ఆమె నటన, టాలెంటే ఆమెను సాధారణ హీరోయిన్ నుంచి లేడీ సూపర్ స్టార్ ను చేశాయి. రీసెంట్ గా అర్జున్ సన్నాఫ్ వైజయంతీ సినిమాలో నటించి, కర్తవ్యం సినిమాలోని వైజయంతిని గుర్తు చేసిన విజయశాంతి ఆ సినిమాలో తన నటనతో మంచి మార్కులు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను తెలిపారు. తాను ఎలాంటి నటి, ఎలాంటి సినిమాలు చేశాననే విషయం గత తరానికి తెలుసని, ఈ తరానికి కూడా తన టాలెంట్ తెలియాలనే ఆలోచనతోనే అర్జున్ సన్నాఫ్ వైజయంతీ సినిమా చేశానని చెప్తున్న విజయశాంతి, ఈ కథలో తల్లీ కొడుకుల మధ్య ఉండే ఎమోషన్ తో పాటూ యాక్షన్ కూడా తనను ఎట్రాక్ట్ చేసిందని, ఈ ఏజ్ లో తనకు యాక్షన్ ఎంతో పెద్ద సవాల్ అని, అయినప్పటికీ దాన్ని ఛాలెంజ్ గా తీసుకుని చేశానని, సినిమా రిలీజయ్యాక అందరి నుంచి ఈ విషయంలో ప్రశంసలొస్తుంటే ఆనందంగా ఉందని విజయశాంతి తెలిపారు.



రాములమ్మను ఎలాంటి క్యారెక్టర్ లో చూడాలనుకున్నామో అలాంటి పాత్రలోనే చూశామని అందరూ అంటున్నారని, కళ్యాణ్ రామ్ కూడా ఎంతో బాగా నటించాడని, స్క్రీన్ పైనే కాకుండా ఆఫ్ స్క్రీన్ లో కూడా తమ బంధం అలానే ఉంటుందని, కళ్యాణ్ రామ్ తనపై చూపించే ప్రేమ, ఆప్యాయత చూస్తుంటే, గత జన్మలో తను నా బిడ్డేమో అనిపిస్తుందని.. తల్లి, కొడుకుల గురించి కళ్యాణ్ రామ్ అలా మాట్లాడుతుంటే చాలా గర్వంగా అనిపించిందని విజయశాంతి అన్నారు.కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల్ని చూస్తున్నాకాబట్టి సినిమాను చంపేయొద్దని మాట్లాడానని, ఇండస్ట్రీపై ఆధారపడి ఎంతోమంది బతుకుతున్నారని అందుకే కనీస బాధ్యత వ్యవహరించాలని చెప్పానన్నారు. ప్రతీ ఒక్కరూ హీరోలతో సమానంగా హీరోయిన్లకు కూడా గౌరవం ఇవ్వాలని, సీనియర్ ఎన్టీఆర్ తనకంటే ఎంత చిన్నవాళ్లనైనా మీరు అనే గౌరవించేవారని, ఆయన్ను చూసే అందరితో గౌరవంగా ఉండటం నేర్చుకున్నానని చెప్పిన ఆమె, హీరోయిన్లకు పెద్ద పాత్రలు ఇస్తే వాళ్లను వాళ్లు ప్రూవ్ చేసుకునే ఛాన్స్ ఉంటుందన్నారు.సుమారు 60 మంది హీరోలతో కలిసి పనిచేసిన తాను ఎన్నో ప్రయోగాలు చేశానని, ప్రతీ సినిమాలో హీరోలకు లుక్ మారినా తనకు మాత్రం అదే లుక్ ఉండేదని, ఆ లుక్ లోనే ఎప్పటికప్పుడు ఎన్నోరకాల ఎమోషన్స్ పలికించేదాన్నని, అందుకే ఆడియన్స్ తనను సింహాసనంపై కూర్చోపెట్టారని, పొలిటీషియన్ గా మీటింగ్స్ కు వెళ్లినప్పుడు మీలో ఉండే ధైర్యమే మాకు ఇన్స్పిరేషన్ అని చెప్పినప్పుడు చాలా సంతృప్తిగా ఉండేదని, ప్రేక్షకులకు కృష్ణుడు అనగానే ఎన్టీఆర్ ఎలా గుర్తొస్తారో, లేడీ పోలీసాఫీసర్ అనగానే విజయశాంతి గుర్తొస్తుందని, అందుకే ఇందులోని వైజయంతీ పాత్రను చేశానని విజయశాంతి చెప్పారు.

## ఎన్టీఆర్ బాడీ డబుల్ వార్ 2ను రిజెక్ట్ చేశాడా?

: తెరపై కనిపించే హీరోలకు డూప్‌లు అంటే బాడీ డబుల్ లు ఉంటారన్నది చాలా మందికి తెలిసినవిషయమే. తెరపై వీరోచిత విన్యాసాలు చేసే హీరోలని చూసి అభిమానులు,ప్రేక్షకులు సంభ్రమాశ్చర్యాలకు లోనవుతూ ఉంటారు. సూపర్ హీరోల్లా అభిమాన హీరోలు చేసే సాహాలోపేతమైన విన్యాసాలు, ఒళ్లుగగుర్పొడిచే స్టంట్‌లు మన హీరోలు చేయడం లేదంటే నమ్మడానికి కొంత కష్టంగానే ఉంటుంది కానీ క్లిష్టతమైన స్టంట్‌లు చేసేది మాత్రం హీరోలు కాదు వారి డూప్‌లు అంటే బాడీ డబుల్‌లు. ప్రతి హీరోకు బాడీ డబుల్ ఉన్నాడు. మెగాస్టార్ చిరంజీవి నుంచి క్రేజీ హీరోల వరకు బాడీ డబుల్స్ ఉన్నారు. ప్రతి సినిమాలోనూ, చివరికి కమర్షియల్ యాడ్స్‌లలోనూ హీరోలు చేయలేని స్టంట్స్ చేస్తూ వారికి పేరు తెచ్చి పెడుతున్నారు. అందరి హీరోల్లాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు కూడా ఓ డూప్, ఓ బాడీ డబుల్ ఉన్నాడు. అతనే ఈశ్వర్ హరీస్. ఐటీ రంగంలో జాబ్‌ని వదులుకుని గత కొంత కాలంగా ఎన్టీఆర్‌కు బాడీ డబుల్‌గా పని చేస్తూ వస్తున్నాడు. ఎన్టీఆర్ కోసం వీరోచిత విన్యాసాల్లో కనిపించిన ఈశ్వర్ ఓ భారీ క్రేజీ ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేశాడట. అదే బాలీవుడ్ మూవీ 'వార్ 2'. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌కు పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. యష్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ ఫ్రాంఛైజీల్లోని 'వార్'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీలో హృతిక్ రోషన్ నటిస్తున్న విషయం తెలిసిందే. 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్



ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని ఎన్టీఆర్ బాడీ డబుల్ తిరస్కరించాడట. కారణం తను డిమాండ్ చేసిన మొత్తాన్ని ఇవ్వకపోవడమేనట. తను డిమాండ్ చేసిన పారితోషికంతో పాటు ముంబై ఫ్లైట్ ఛార్జీలు కూడా ఇవ్వనన్నారట. దీంతో హర్ట్ అయిన ఈశ్వర్ 'వార్ 2'ని తిరస్కరించాడట. మరి అతని స్థానంలో ఎన్టీఆర్ బాడీ డబుల్‌గా ఎవరిని తీసుకున్నారు? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే 'వార్ 2'ఆగస్టు 14న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. దీని తరువాత ఎన్టీఆర్ కోసం బాలీవుడ్ డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ క్యూ కడతారని ఇన్ సైడ్ టాక్.

## రెండేళ్ల క్రితం నా పుట్టిన రోజు అక్కడే జరిగింది : విజయ్ దేవరకొండ

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కుదిపేసింది. అమాయకులైన పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను, ఉగ్రవాద సంస్థలను క్షమించవద్దంటూ దేశం మొత్తం ముక్త కంఠంతో డిమాండ్ చేస్తుంది. సోషల్ మీడియాలో చాలా మంది దీనికి ప్రతీకారం తీసుకోవాల్సిందే అంటూ డిమాండ్ చేస్తున్నారు. సామాన్యులు మాత్రమే కాకుండా సెలబ్రెటీలు సైతం ఈ ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించి చనిపోయిన పర్యాటకులకు ప్రగాడ సంతాపం తెలియజేశారు. టాలీవుడ్‌కి చెందిన సినీ ప్రముఖులు పలువురు ఈ దారుణంపై స్పందించారు. సోషల్ మీడియా ద్వారా పలువురు తమ సంతాపం తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి స్పందిస్తూ... 28 మంది చనిపోయిన ఈ ఘటన హృదయ విదారకమైనది. ఉగ్రవాదులు పాల్పడిన ఈ చర్య క్షమించరానిది. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. విజయ్ దేవరకొండ స్పందిస్తూ... రెండు సంవత్సరాల క్రితం పహల్గాంలో ఒక షూటింగ్‌లో పాల్గొన్నాను. ఆ సమయంలో షూటింగ్ చాలా సరదాగా నవ్వుల మధ్య సాగింది. ఆ సమయంలో మమ్మల్ని చాలా జాగ్రత్తగా స్థానిక కశ్మీరీలు చూసుకున్నారు. వారి ప్రేమ మధ్య ఆ సమయంలో నా పుట్టిన రోజు జరుపుకున్నాను. నిన్న జరిగిన హృదయ విదారక ఘటన నాకు కోపం తెప్పించింది. మిమ్మల్ని మీరు ఒక దళంగా చెప్పుకుంటూ పర్యాటకులను కాల్చి చంపడం అనేది కచ్చితంగా పిరికిపంద చర్య అంటూ ఉగ్రవాదుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. కాశ్మీర్‌కు మేము అండగా నిలుస్తాము. ఈ పిరికి వాళ్ళు త్వరలోనే నిర్మూలించబడుతారు. భారతదేశం ఎప్పటికీ ఉగ్రవాదానికి తలవంచదు. అల్లు అర్జున్ స్పందిస్తూ... పహల్గాం ఎంతో అందమైన ప్రదేశం. అక్కడ జరిగిన ఘటన తెలిసి గుండె పగిలింది. బాధిత కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఎన్టీఆర్ స్పందిస్తూ... పహల్గాం ఘటనలో చనిపోయిన వారిని, బాధితులను చూస్తూ ఉంటే హృదయం బరువెక్కుతోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. అక్కడ శాంతి కోసం ప్రార్థిస్తున్నాను అన్నారు. నాని స్పందిస్తూ... మూడు నెలల క్రితం అక్కడ 200 మందితో కలిసి షూటింగ్‌లో పాల్గొన్నాను. ఇలాంటి దారుణాన్ని ఊహించలేదు. ఉగ్రదాడి హృదయాన్ని కలచి వేసింది అన్నారు. మహేష్ బాబు స్పందిస్తూ... ఇది డార్క్ డే, ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. బాధిత కుటుంబాలకు అండగా ఉందాం అన్నారు. అక్షయ్ కుమార్ స్పందిస్తూ... ఈ దాడి దారుణమైనది. అమాయకులను చంపడం అనేది దారుణం. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను. సంజయ్ దత్ స్పందిస్తూ... ఇది కచ్చితంగా క్షమించరాని ఘాతుకం. ఈ ఉగ్ర చర్యపై అందరూ మౌనం వీడాలి, తప్పకుండా ప్రతీకారం తీర్చుకోవాల్సిందే అని అన్నారు. జాన్వీ కపూర్ స్పందిస్తూ... పహల్గాం ఉగ్ర దాడి గురించి తెలిసి షాక్ అయ్యాను. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అనేది అన్యాయం. ఇలాంటి అనాగరిక చర్యల వల్ల నాలోని కోపాన్ని అణచివేయలేక పోతున్నాను. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం ప్రార్థన చేస్తున్నా. మేం మొత్తం మీ వెంట ఉన్నాం. ఈ సమయంలో ధైర్యంగా ఉండండి. సోనూసూద్ స్పందిస్తూ... అమాయకపై పర్యాటకులపై ఉగ్రదాడి జరగడం దారుణం. ఇది కచ్చితంగా పిరికిపంద చర్య. నాగరిక ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు ఉండకూడదు.





## ఎన్టీఆర్ తగ్గితే పుష్పరాజ్ మాత్రం తగ్గేదేలే!

'పుష్ప 2'తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు దక్కిన పాపులారిటీ అంతా ఇంతా కాదు. దేశంలోని నలుమూలలకు బన్నీ క్రేజ్ పాకిన విషయం తెలిసిందే. స్టైల్‌కు ఐకాన్‌గా నిలిచిన అల్లు అర్జున్ ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డుల్ని తిరగరాయడమే కాకుండా అత్యంత వివాదాలకు కేంద్ర బిందువుగా నిలవడం, జాతీయ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారడం తెలిసిందే. 'పుష్ప ది రూల్' పేరుకు తగ్గట్టే బాక్సాఫీస్‌ని రూల్ చేసిన బన్నీ ఈ సినిమాతో వరల్డ్ వైడ్‌గా రూ.1800 కోట్లు సాధించి ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఇంతటి సంచలన విజయం తరువాత అల్లు అర్జున్ సొందరపడకుండా 'పుష్ప2' లాంటి బ్లాస్టింగ్ హిట్ తరువాత అంతకు మించి అనే స్థాయి సినిమాతో ప్రేక్షకు ముందుకు రాబోతున్నాడు. 'పుష్ప 2' తరువాత బన్నీ తమిళ దర్శకుడు అట్లీ డైరెక్షన్‌లో పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే.అయితే ఈ సినిమా కోసం బన్నీ ఎక్కడా తగ్గడం లేదు. ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' కోసం ఎన్టీఆర్ దాదాపు 18 కేజీలు బరువు తగ్గడం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ ఏంటీ ఇలా తగ్గుతున్నాడు? .. ఎందుకింతగా తగ్గుతున్నాడు? ఎన్టీఆర్ బొద్దుగా ఉంటేనే మజా కానీ ప్రశాంత్ నీల్ అందుకు పూర్తి భిన్నంగా 'డ్రాగన్' కోసం ఎన్టీఆర్‌ని మరీ లీన్‌గా తయారు చేస్తున్నాడేంటీ? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎన్టీఆర్‌ని చూసి ఫ్యాన్స్ షాక్‌కు గురయ్యారు కూడా. అయితే తన తదుపరి ప్రాజెక్ట్ కోసం పుష్పరాజ్ మాత్రం తగ్గేదేలే అంటున్నాడు. అట్లీతో బన్నీ ఓ భారీ ప్రాజెక్ట్‌ని చేయబోతున్న విషయం తెలిసింద్ సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్ కోసం పలువురు హాలీవుడ్ టెక్నీషియన్‌లు పనిచేయబోతున్నారు. ఇదిలా ఉంటే ఈ ప్రాజెక్ట్‌లో బన్నీ సూపర్ హీరో తరహా క్యారెక్టర్‌లో కనిపించనున్నాడట. అయితే అందు కోసం బరువు తగ్గుతాడేమోనని అంతా అనుకుంటే అందుకు పూర్తి భిన్నంగా బన్నీ తగ్గేదేలే అన్నట్టుగా మునుపటికంటే ఫిట్‌గా మారిపోయారు. తాజాగా శంషాబాద్ ఏయిర్ పోర్ట్‌లో బన్నీ కనిపించిన తీరుకు అంతా అవాక్కవుతున్నారు. డెనిమ్ బ్లాక్ డ్రెస్‌లో బన్నీ మునుపటికంటే ఫిట్‌గా మరింత బొద్దుగా కనిపించడం విశేషం. ఫిజిక్ పెంచేసిన అల్లు అర్జున్ మరింత గ్లోతో కనిపించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఫ్యాషన్‌కి ఐకాన్‌గా భావించే బన్నీ బ్లాక్ డ్రెస్‌లో మరింత మ్యాన్లీగా కనిపించారు. ఇప్పటికే అట్లీ మూవీ లుక్ టెస్ట్ పూర్తి కావడంతో బన్నీ ఈ మూవీలో మరింత ఫిట్‌గా కనిపించి అదరగొట్టబోతున్నాడని అభిమానులు పండగ చేసుకుంటున్నారు.



Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. “RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com